# మెట్రో ఈవినింగ్స్

ఎడిటర్ : దేవరకొండ కాళిదాస్

రూ.6/-

Estd : 1998, RNI No.68319/98

గోల్కొండ TV

హైదరాబాద్,ఆదివారం,
ఏప్రిల్ 19, 2026
పేజీలు : 8+4
సంపుటి: 28,సంచిక:270

Published from Hyderabad http://epaper.metroevenings.com Metro Evenings Telugu Daily

ఆదివారం, తేది:19-04-2026 శ్రీ పరాభవ నామ సంవత్సరం,చైత్ర మాసం,ఉత్తరాయణం-వసంత రుతువు,బహుళ పక్షం,విదియ,భరణి,వర్జ్యం,రా.8.48ల 10.17



## భారత నౌకలపై ఐఆర్‌సీజీ కాల్పులు!



ఇంటర్నెట్ డెస్క్: హోర్ముజ్‌ను దాటేందుకు ప్రయత్నించిన రెండు భారత నౌకలపై ఐఆర్‌సీజీ కాల్పులు జరిపినట్లు ఆ దేశ మీడియా వెల్లడించింది. అందులో ఒకటి 20 లక్షల బ్యారెళ్ల ఇరాక్ ఆయిల్తో వెళ్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆ రెండు భారత షిప్పులు హోర్ముజ్ నుంచి తిరిగి వెనక్కి వెళ్లిపోయాయని తెలిపింది. నౌకలతో పాటు అందులోని సిబ్బంది క్షేమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో ఢిల్లీలోని ఇరాన్ రాయబారికి భారత ప్రభుత్వం సమన్లు ఇచ్చే ఛాన్స్ ఉంది.

# నారీశక్తిని అడ్డుకున్నారు

## భ్రూణహత్యకు పాల్పడ్డారు



జాతినుద్దేశించి ప్రధాని ప్రసంగం

**డీఎంకే,తృణమూల్.సమాజ్‌వాదీ పార్టీలు ప్రజలను మోసం చేశాయి**
**డీలిమిటేషన్‌పై మిత్రపక్షాలు అసత్య ప్రచారాలు చేశాయి**
**భారీ మూల్యం చెల్లించుకుంటారు**
**డీలిమిటేషన్ వల్ల ఏరాష్ట్రానికి అన్యాయం జరుగదు**

ఢిల్లీ (మెట్రోన్యూస్): మహిళా సాధికారతపై తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలుకు తాము కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇవాళ (శనివారం రాత్రి) జాతినుద్దేశించి ప్రసంగించిన ఆయన, పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం పొందకపోవడానికి విపల వైఖరే కారణమని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా విపలు చారిత్రక తప్పిదం చేశాయని ప్రధాని అన్నారు. రాజకీయ స్వార్థం కోసమే వారు ఈ బిల్లును వ్యతిరేకిం చారని, వారి ద్వంద్వ ప్రమాణాలను దేశం మొత్తం గమనిస్తోందని దుయ్యబట్టారు. cదేశంలోని తల్లులకు, సోదరీ మణులకు నేను క్షమాపణలు చెబుతున్నాను. ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదింపజేయ డానికి శక్తివంచన లేకుండా ప్రయత్నించింది, కానీ కొందరి రాజకీయ ప్రయోజనాల వల్ల అది సాధ్యపడలేదు అని మోదీ ఉద్వేగంగా పేర్కొన్నారు.

## మహిళా బిల్లుపై

# మోదికి నిజాయితీ లేదు






ఢిల్లీ (మెట్రోన్యూస్): మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం..భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్లో అందరూ మద్దతు తెలిపేవారు. మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలి అని రేవంత్ అన్నారు.

# బుధవారమే డెడ్‌లైన్..

## ఒప్పందం కుదరకుంటే మళ్లీ బాంబులే



డీల్ కుదరకుంటే మళ్లీ బాంబుల దాడులు తప్పవని హెచ్చరిక
ట్రంప్ వాదనలు పూర్తిగా అబద్ధమని కొట్టిపారేసిన ఇరాన్
యురేనియం నిల్వలను తరలించే ప్రసక్తే లేదని స్పష్టీకరణ

ఇంటర్నెట్ డెస్క్: అణు ఒప్పందం విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. వచ్చే బుధవారం లోపు ఒప్పందం ఖరారు కాకపోతే ఇరాన్‌పై మళ్లీ బాంబు దాడులు ప్రారంభిస్తామని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, ట్రంప్ వాదనలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. అవన్నీ అబద్ధాలని కొట్టిపారేసింది.హమాస్, హిజ్బుల్లా వంటి సంస్థలకు నిధులు ఆపడానికి, అణు కార్యక్రమాన్ని నిరవధికంగా నిలిపివేయడానికి ఇరాన్ అంగీకరించిందని ట్రంప్ తెలిపారు. ఇరాన్‌లోని శుద్ధిచేసిన యురేనియం నిల్వలను కూడా అమెరికాకు తరలించడానికి ఒప్పుకుందని ఆయన ప్రకటించారు. ఒప్పందం పూర్తయ్యే వరకు ఇరాన్‌పై నావికాదళ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ఘాటుగా స్పందించింది.

# మేలో పరిషత్ పోరు

- ఓటర్ల జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ
- మే నెలలోనే పోలింగ్ నిర్వహించేందుకు వేగంగా కసరత్తు
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు గ్రీన్ సిగ్నల్‌తో ముందుకు సాగుతున్న ప్రక్రియ
- అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ప్రతిష్ఠాత్మకంగా మారిన ఎన్నికలు




హైదరాబాద్ (మెట్రోన్యూస్): తెలంగాణలో మరోసారి ఎన్నికల వాతావరణం వేడెక్కింది. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇప్పుడు మండల, జిల్లా ప్రజాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కసరత్తును వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా తయారీకి శుక్రవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలోనే జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల కలెక్టర్లకు ఎన్నికల నిర్వహణపై ఎస్ఈసీ దిశానిర్దేశం చేసింది.కేంద్ర ఎన్నికల సంఘం 2025 జులై 10 నుంచి 2026 ఫిబ్రవరి 5 వరకు సవరించిన ఓటర్ల జాబితా ఆధారంగా ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. నియోజకవర్గాల వారీగా అదనపు ఓటర్లను గుర్తించి, వారిని సంబంధిత గ్రామ పంచాయతీలు, పోలింగ్ కేంద్రాలకు అనుగుణంగా వర్గీకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ డేటాలో ఏవైనా లోపాలుంటే ఈ నెల 23వ తేదీలోగా నివేదించాలని, ఆ తర్వాత ముసాయిదా జాబితా విడుదల చేసి అభ్యంతరాలను స్వీకరిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేసింది. అభ్యంతరాల స్వీకరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు.గతంలో 2019 మే నెలలో ఈ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. ప్రజాప్రతినిధుల పదవీకాలం గతేడాది జూన్‌తో ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించింది.



# బయటకు వస్తే పులి సంగతి చెబుతాం

## కేసీఆర్‌పై మహేశ్ గౌడ్ సెటైర్లు

హైదరాబాద్ (మెట్రోన్యూస్): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. బయటకు వస్తే పులి సంగతి చెబుతామని హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని.. పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు. గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.

# మండుతున్న ఎండలు..

## కొమురంభీమ్ జిల్లాలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత



హైదరాబాద్ (మెట్రోన్యూస్): తెలంగాణ రాష్ట్రంలో భానుడి భగభగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే బయటకు రాలేని పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. కొమురంభీమ్ జిల్లాలోని కెరమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. నిజామాబాద్ జిల్లాలోని మెండోరాలో 44.5 డిగ్రీలు, జగిత్యాల జిల్లా ఎండపల్లిలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణ లోని అన్ని ప్రాంతాల్లో గత సంవత్సరం ఇదే రోజుతో పోలిస్తే ఉష్ణోగ్రతలు మూడు నుంచి నాలుగు డిగ్రీలకు పైగా పెరి గాయి. గత సంవత్సరం ఇదే రోజున అత్యధిక ఉష్ణోగ్రత 43.4 డిగ్రీలు కాగా, ఈ సంవత్సరం నేడు 44.6 డిగ్రీలుగా నమోదైంది.

# తమిళనాడులో డిఎంకె కూటమిదే విజయం

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి



తమిళనాడు (మెట్రో న్యూస్ ): ముఖ్యమంత్రి,డీఎంకే అధినేత స్టాలిన్ నాయకత్వంలోని కూటమి తమిళనాడులో తిరిగి మంచి మెజారిటీతో అధికారంలోకి రాబోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన తమిళనాడు రాష్ట్రంలోని రాణిపేట జిల్లా షోలింగేర్ సర్కిల్ సమీపంలోని పండియానల్లూర్ లో ఏర్పాటుచేసిన రాహుల్ గాంధీ సభలో పాల్గొన్నారు. సభ ఏర్పాట్ల ముందు శనివారం ఉదయం రాణిపేట జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో ప్రసంగించారు. లౌకిక వాదాన్ని బలోపేతం చేయడంలో సంరక్షించడంలో తమిళనాడు ప్రజలు ముందుంటారన్నారు.



20న రెండో విడత

# రైతు భరోసా నిధులు

హైదరాబాద్ (మెట్రోన్యూస్): రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెండో విడత రైతు భరోసా నిధులను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుంది. ఈ నెల 20వ తేదీన భూపాలపల్లి జిల్లా కాటారం బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిధులను విడుదల చేయనున్నారు.
రెండో విడతలో 45,11,947 మంది రైతులకు రూ.5,653 కోట్ల నిధులను వారి వారి ఖాతాల్లో జమ చేయనున్నారు. మార్చి 22వ తేదీన సిద్దిపేట జిల్లా నర్మెటలో జరిగిన బహిరంగ సభలో తొలి విడతగా 1.50 కోట్ల ఎకరాలకు రూ.3,590 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ క్రమంలో, రైతులు రెండో విడత రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్నారు.

మెట్రో



హైదరాబాద్,
ఆదివారం
ఏప్రిల్ 19 ,2026

# నగరవ్యాప్తంగా 'ఆపరేషన్ సేఫ్ స్కూల్'

## 558 షాపులపై పోలీసుల దాడులు

- 5 వేల మంది సిబ్బందితో స్పెషల్ డ్రైవ్
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన

### పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్

**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును చిదిమేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించడమే లక్ష్యంగా హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం శనివారం నగరవ్యాప్తంగా 'ఆపరేషన్ సేఫ్ స్కూల్' పేరుతో భారీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. విద్యాసంస్థల పరిసరాలను వ్యసన రహితంగా తీర్చిదిద్ది, చిన్నారులు పెడదోవ పట్టకుండా చూడాలనే సంకల్పంతో ఈ ప్రత్యేక సోదాలు చేపట్టింది. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం.. పొగాకులోని నికోటిన్‌కు అలవాటు పడటం అనేది మాదకద్రవ్యాల ఊబిలోకి వెళ్లేందుకు మొదటి మెట్టుగా మారుతోంది. విద్యాసంస్థల సమీపంలో లభించే పొగాకు ఉత్పత్తుల వల్ల విద్యార్థులు క్రమంగా ఆల్కహాల్, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలయ్యే ప్రమాదం ఉంది. ఈ అలవాట్లు చివరకు వారిని చిన్నపాటి నేరాల నుంచి తీవ్రమైన నేరాల వైపు పురికొల్పి, వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేస్తున్నాయి. ఈ విషవలయాన్ని ప్రాథమిక దశలోనే తుంచివేసేందుకు పోలీసులు ఈ కఠిన చర్యలకు ఉపక్రమించారు.సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 సెక్షన్ 6() ప్రకారం విద్యాసంస్థలకు 100 గజాల లోపు పొగాకు విక్రయాలు పూర్తిగా నిషిద్ధం. అలాగే, మైనర్లకు పొగాకు ఉత్పత్తులను విక్రయించడం జువైనల్ జస్టిస్ యాక్ట్ సెక్షన్ 77 ప్రకారం శిక్షార్హమైన నేరం. ఈ చట్టాల అమలును పక్కాగా పర్యవేక్షిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై పోలీసులు ఏకకాలంలో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, నేతృత్వంలో శనివారం సుమారు 5 వేల మంది సిబ్బంది విద్యా సంస్థల సమీపంలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న 558 షాపుల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ డ్రైవ్ లో టాస్క్ ఫోర్స్, స్పెషల్ టీమ్స్, హెచ్-న్యూ, రిజర్వ్, లా అండ్ ఆర్డర్ పోలీసులు పాల్గొన్నారు. సీపీ సజ్జనర్, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఆపరేషన్‌ను పర్యవేక్షించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపట్టిన డెకాయ్ ఆపరేషన్‌లో పలు దుకాణదారులు నిబంధనలను బేఖాతరు చేస్తూ చిన్నపిల్లలకు పొగాకు ఉత్పత్తులను అమ్ముతున్నట్లు ఆధారాలతో సహా తేలిందని వివరించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల సమీపంలో ఇలాంటి విక్రయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ తరహా నేరాలు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా ఉంచేందుకు వీలుగా 'హెచ్-న్యూ' విభాగంలో ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పెనుముప్పును అరికట్టడం కేవలం పోలీసుల బాధ్యతే కాదని, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సైతం సామాజిక బాధ్యతగా స్పందించాలని కోరారు. విద్యాసంస్థల



సమీపంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 లేదా హెచ్-న్యూ ఫోన్ నంబర్ 8712661601కు సమాచారం అందించాలని సూచించారు. ఈ ఆపరేషన్‌లో అదనపు సీపీలు ఎం శ్రీనివాసులు, తఫ్సీర్ ఇక్బాల్, , జాయింట్ సీపీలు జోయల్ డేవిస్, శ్రీమతి శ్వేత, టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, డీసీపీలురక్షిత కృష్ణ మూర్తి, ఖారె కిరణ్ ప్రభాకర్ ఎస్.శ్రీనివాస్ శిల్పవల్లి ఎ.రమణా రెడ్డి జి. చంద్రమోహన్, వి. అరవింద్ బాబు, అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాసరావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు మత్తుగూడలో హిందూ సమ్మేళనం

**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** మత్తుగూడ బస్తీ నాగోల్ వేదికగా నేడు హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. ఫతుల్లా గూడ లో సాయంత్రం నిర్వహించే ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ అమోఘ దేశపతి, తెలంగాణా హైకోర్టు సీనియర్ న్యాయవాది కశం శెట్టి కరుణా సాగర్ చీకొంటి రమ్య కృష్ణ, (రచ్చ రాములమ్మ )లు హాజరువుతున్నారు.

## 34 మంది విద్యార్థులకు నవోదయలలో చోటు

**మెట్రోన్యూస్,ఇబ్రహీంపట్నం:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం కేంద్రంగా విద్యా సేవలను అందిస్తున్న యూనివర్సల్ కోచింగ్ సెంటర్ మరోసారి విశిష్ట ఫలితాలతో అందరి ప్రశంసలు అందుకుంది. ఇటీవల విడుదలైన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ సంస్థ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,34 మంది విద్యార్థులు నవోదయ విద్యాలయాలలో ఉచిత విద్యకు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కార్పొరేట్ స్థాయి పోటీని తట్టుకుని ఈ విజయాన్ని సాధించడం గమనార్హం. గత 7 ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో విద్యా సేవలు అందిస్తున్న ఈ కోచింగ్ సెంటర్, తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తోంది. ఈసారి విజయాన్ని సాధించిన విద్యార్థులలో మోక్షిత్, ప్రణయ్ రాజ్, కె. జయప్రకాశ్, ఎం. వైదిక్, శ్రీఆదిత్యవర్ధన్, ఏ. హర్షిత్ తేజ్, అకిరానందన్, సమన్వీ, రిత్విక్, హిమాన్షు, తేజశ్విని, మోక్షజ్ఞ, నిహాల్, ఆశ్వత్, సాయితనీష్, రేహాన్, హర్షిత్, జ్ఞానేష్, త్రివిక్రమ్, ఎన్. రిత్విక్, సాత్విక్, మోక్ష, అనీష్, సాయిప్రణవ్, వర్షిణి, చిత్రిక్, శ్రీమహా, వైష్ణవి, గౌతమ్, వందన, చరణ్ తేజ్, గౌతమ్ వర్మ, ప్రణయ్ కుమార్, అభినయా తదితరులు ఉన్నారు. ఎంపికైన విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందనలు తెలిపారు. ఈ విజయంతో సంస్థపై తల్లిదండ్రుల విశ్వాసం మరింత పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. వివరాలకు 6302224279, 8885481117 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## మంత్రి అజహరుద్దీన్‌కు సిక్కు ప్రతినిధుల ఆహ్వానం

- రాష్ట్ర పండుగగా ప్రకటించాలి
- సిక్కు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్

**హైదరాబాద్, (మెట్రో న్యూస్ ):** సామరస్యాన్ని ప్రతిబింబించే కీలక పరిణామంగా, సిక్కు సమాజానికి చెందిన ప్రతినిధుల బృందం పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్,మైనారిటీ వెల్ఫేర్ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ ను నేడు కలిశారు,రాబోయే వైశాఖి ఖాల్సా ఫౌండేషన్ డే వేడుకలకు హాజరుకావాలని అధికారికంగా వారు ఆహ్వానించారు.ఏప్రిల్ 14,న జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రహ్మత్‌నగర్ డివిజన్‌లో ఉన్న గురుద్వారా సాహెబ్ శ్రీ గురు రామ్‌దాస్ జీ వద్ద వేడుకలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సిక్కు మతంలో అత్యంత పవిత్రమైన పండుగలలో వైశాఖి ఒకటిగా భావించబడుతుందని వారు పేర్కొన్నారు. సిక్కు ప్రతినిధులు పలు ముఖ్యమైన అంశాలను మంత్రికి వెల్లడించారు.వైశాఖిని రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రభుత్వ సెలవు ఇవ్వాలని, అలాగే సిక్కు సమాజ అభివృద్ధి కోసం సిక్కు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ స్పందిస్తూ, వాటిని



ప్రభుత్వం స్థాయిలో పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సామరస్యాన్ని బలోపేతం చేయడం, మైనారిటీల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటీకి చెందిన నాయకులు సర్దార్ భాగేందర్ సింగ్ మరియు సర్దార్ జోగిందర్ సింగ్ ముల్తాని మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు., తమ సమస్యలకు తగిన పరిష్కారం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే వైశాఖి వేడుకలకు భారీగా భక్తులు హాజరవుతారని, ప్రత్యేక ప్రార్థనలు, సామాజిక సేవా కార్యక్రమాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మంగ్లీని బహిష్కరించండి

**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** సింగర్ మంగ్లీని సినిమా ఇండస్ట్రీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ మా అసోసియేషన్ ప్రొడ్యూసర్ కౌన్సిల్‌కు తెలంగాణ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సంపత్ నాయక్ ఫిర్యాదు చేశారు.నిరుపేద బాధితులకు న్యాయం జరిగే వరకు మంగ్లీని బహిష్కరించాలని సంపత్ నాయక్ డిమాండ్ చేశారు మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలపై పంజాగుట్ట పీఎస్‌లో మంగ్లీపై కేసు నమోదు.అయిందని ఆయన పేర్కొన్నారు.






## కిషన్ రెడ్డికి టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సవాల్

**హైదరాబాద్ (మెట్రో న్యూస్):** ఓవైసీ జపం, రాముని పేరు చెప్పకుండా అభివృద్ధి పేరుతో కిషన్ రెడ్డి రానున్న ఎన్నికల్లో గెలువాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సవాల్ చేశారు. ప్రజలు అభివృద్ధి గూర్చి ఆలోచిస్తున్నారే తప్ప దేవుడి పేరు చెపితే ఓట్లు వేసే పరిస్థితి లో లేరన్నారు. శనివారం ఆయన గాంధీ భవన్లో మీడియా తొ మాట్లాడారు.మహిళా బిల్లు ముసుగులో డి లిమిటేషన్ బిల్లు తెచ్చారని బీజేపీ అక్రమంగా , అశాస్త్రీయంగ బిల్లు పాస్ చేసుకోవాలని చూసిందని తెలిపారు.బిల్లు వీగిపోవడం మోడీ కి చెంపపెట్టు వంటిదని మోడీ ప్రజాస్వామ్యాన్ని పట్టించు కోకుండా ఒంటెద్దో పోకడతో పోయారన్నారు.అందుకే ప్రజాస్వామ్యం విజయం సాధించిందని వివరించారు. ఉత్తర భారత దేశానికి ఎక్కువ దక్షిణానికి తక్కువ సీట్లు వచ్చే బిల్లును అడ్డుకోవడంలో ఖర్గే, రాహుల్, సోనియా , ప్రియాంక గాంధీ లు సక్సెస్ అయ్యారని తెలిపారు.బిల్లు వీగిపోవడం చూస్తే బీజేపీ కి , ఎన్డి ఏ కు మహిళల పట్ల ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుందని పేర్కొన్నారు. బిల్లు వీగిపోవాలనే డి లిమిటేషన్ తో లింక్ పెట్టారన్నారు తొలి మహిళ ప్రధాని, స్పీకర్, రాష్ట్రపతిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దని స్వాతంత్ర్య ఉద్యమంలో పార్టిసిపేట్ లేని బీజేపీ ఒక్కసారైనా మహిళను జాతీయ అధ్యక్షురాలిని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.ఇలాంటి వారు మహిళల గురించి మాట్లాడుతున్నారన్నారు ఆర్ఎస్ ఎస్ ,వీ హెచ్ పీ , భజరంగ్ దళ్, బీజేపీ లు మహిళలకు ఎప్పుడూ అవకాశాలు ఇవ్వ లేదని తెలిపారు.ప్రధాని పచ్చి మోసగాడని అబద్ధాలతో ప్రజలను మోసం చేసి.. నిందను వేరే వాళ్ళ మీద వేయాలని చూస్తున్నారన్నారు కుల, మతాల పేరుతో ఎంపీ లు అయ్యి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని చెప్పారు. కర్ణాటక ఎంపీ మాట్లాడితే ...తెలంగాణ బీజేపీ ఎంపీ లు అడ్డుకునే సోయి లేకుండా పోయిందని అన్నారు.ఎంతో మంది బలిదానలతో తెలంగాణ వస్తె ... పాకిస్తాన్ తో తెలంగాణ ను బుద్ధి లేని ఎంపీ పోల్చితే ..బుద్ధి ఉన్న తెలంగాణ ఎంపీ లు ఎందుకు నోరు మెదప లేదని మహేష్ గౌడ్ తెలిపారు.40 ఏళ్ల కిషన్ రెడ్డి రాజకీయంలో ఒక్క




బీసీ లీడర్ ను అయిన తయారు చేశారాఅని అడిగారు.బీజేపీ మోసం పార్టీ అని మహిళలే కాదు, యావత్తు బీసీ లు గ్రహిస్తున్నారన్నారు తెలంగాణలో బీసీ ల నోటికాడి ముద్దను బీజేపీ లాగేసిందని తెలిపారు ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో వైట్ పేపర్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన పీసీసీ నాయకత్వాన్ని ఒప్పుకొనే కదా...మాకు ప్రజలు ఓట్లేశారని తెలిపారు. హరీష్ రావు వ్యాఖ్యలకు కూడా ఆయన కౌంటర్ ఇచ్చారు పులి కష్టం ఫారం హౌస్‌కి పరిమితమయ్యిందని అదే 20 తారీకు పులి తిన్న మేకలు ఎన్నో బయటపెట్టబోతున్నామని తెలిపారు.ప్రాజెక్టులకు పులి ఎన్ని బొక్కలు పెట్టిందో బహిర్గతం చేస్తామన్నారు ఆ పులిని చూసి పిల్లులు ఎగురుతున్నాయన్నారు క్రాస్ బీడ్ వ్యవస్థ తెచ్చింది కేసీఆర్ కాదాఅని అన్నారు మంత్రి వర్గ విస్తరణపై సీఎం సరైన సమాధానం ఇస్తారన్నారు.

## భూదానోద్యమ స్ఫూర్తి చిరస్థాయిగా నిలవాలి టీపీసీసీ అధ్యక్షులు :మహేష్ గౌడ్

**భువనగిరి (మెట్రో న్యూస్ ):** భూదానోద్యమం 75వ వజ్రోత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లిలో ఆచార్య వినోబా భావే శిష్యులు, భూదానోద్యమ ప్రముఖ నాయకుడు బాయి సాబ్ వెదిరే రామచంద్రారెడ్డి కాంస్య విగ్రహన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, మహేష్ కుమార్ గౌడ్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లు , ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ దానాలలో కెల్లా భూదానం గొప్పదని అన్నారు. భూమిలేని పేదలకు భూమి అందించాలనే మహత్తర లక్ష్యంతో ప్రారంభమైన భూదానోద్యమం దేశ చరిత్రలో ఒక మహోన్నత అధ్యాయమని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, గ్రామ స్వరాజ్య సాధనకు భూదానోద్యమం ఒక చారిత్రక ఉద్యమంగా నిలిచిందన్నారు.తమ కుటుంబం కూడా భూదాన స్ఫూర్తితో ముందుకు సాగిందని, గతంలో తమ తాత సంపాదించిన భూమిలో నుంచి 50 ఎకరాలను దానం చేశామని తెలిపారు. ఇటీవల గ్రామ అభివృద్ధి కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు సబ్‌స్టేషన్ నిర్మాణానికి 11 ఎకరాల భూమిని దానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు,వెదిరే రామచంద్రారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఆయన భూదానోద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.భూమి పంచిపెట్టడం ద్వారా పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా సాగిన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా లక్షల



ఎకరాల భూమి దానానికి దారితీసిందన్నారు. భూదానోద్యమానికి పుట్టినిల్లు అయిన పోచంపల్లి తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. అహింసా మార్గంలో సామాజిక మార్పు సాధ్యమని ప్రపంచానికి చాటి చెప్పిన ఉద్యమం భూదానోద్యమమని, భూసంస్కరణల చరిత్రలో ఇది ఒక స్వర్ణ అధ్యాయంగా నిలిచిందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు భూదానోద్యమం ఇచ్చిన సమాన హక్కుల సమాజ నిర్మాణ స్ఫూర్తిని భావితరాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

## సీఎం రాక సందర్భంగా భారీ బందోబస్తు

- కాటారం సబ్ డివిజన్

డిఎస్పి. ఏ సూర్యనారాయణ

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సందర్భంగా భారీ బంధ వాస్తు ఏర్పాటు చేశామని కాటారం సబ్ డివి జన్ డిఎస్పి ఏ సూర్యనారాయణ. మెట్రో న్యూస్‌కు తెలిపారు. నస్తూరు పెల్లి మేడిగడ్డ ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ.నీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఎవరైనా ఆ పరి సితులు కనబడితే పోలీస్ శాఖకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. నస్తూరు పెల్లిలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభకు వచ్చిపోయే ప్రజలు క్షేమంగా వెళ్లి లాభంగా వెళ్లాలని వారు సూచించారు. బైక్‌లపై మద్యం మైకంలో తిరగరాదని హెచ్చరించారు. వాహనాలపై వెళ్లే ప్రజలు ఎవరైనా మద్యం తాగకుండా ఇంటికి వెళ్లాలని అన్నారు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వాహనాలు జాగ్రత్తగా నడపాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. జాగ్రత్తగా వచ్చి జాగ్రత్తగా వెళ్లాలని ఆయన కోరారు. అడుగడుగునా. అ డుగు అడుగున నిఘా నేత్రాలు ఏ ర్పాటు చేశామని అన్నారు. ప్రజా సమస్యలపై తెలం గాణ రాష్ట్ర ముఖ్య మంత్రి మస్తురు పెళ్లికి వస్తున్న సందర్భంగా ప్రజలు వారి వారి ఫిర్యాదులు అందజేసి సమస్యలు పరిష్కా రం కొరకు పోలీస్ శాఖకు అందరు సహకరిం చాలని




ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఎంపీ జోగిన పల్లి సంతోష్‌కు అవార్డు

**హైదరాబాద్ (మెట్రో న్యూస్ ):** బీఆర్ఎస్ నాయకుడు రాజ్య సభ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ కు గ్లోబల్ గ్రీన్ ఐకాన్ అవార్డు దక్కింది. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో లక్షలాది మందిని భాగస్వామ్యం చేస్తూ కోట్ల మొక్కలను ఆయన నాటింప జేశారు.కోట్ల మొక్కలను నాటింప జేయడం ద్వారా ఆయన ప్రతి ఒక్కరిలో పర్యావరణ స్పృహ కల్పించారు. ఈ నేపథ్యంలో నే ఆయనకు ఈ అవార్డు దక్కింది.బ్రిటన్ పార్లమెంట్ లోని హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో జరిగిన.వరల్డ్ క్లైమేట్ లీడర్స్ కాంక్లేవ్ లో అంత ర్జాతీయ ప్రతినిధుల సమక్షంలో ఆయన ఈ అవార్డు అందుకు న్నారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ చేపట్టిన హరితహారం స్ఫూర్తి తోనే కోట్ల మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన వివరించారు.



కృషితోనాస్తి దుర్భిక్షం

మెట్రో ఈవినింగ్

4, హైదరాబాద్ ఆదివారం ఏప్రిల్ 19, 2026

# మోడీ బ్యాక్ డోర్ బిల్‌ను భలేగా దెబ్బేసిన విపక్షాలు

సరిపోయారు ఇద్దరు. సాగుతుంది మీకు అలాగా'అనే డైలాగ్ గుర్తుందా? సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో పెద్దోడు వెంకటేశ్.. చిన్నోడు మహేశ్ బాబులను ఉద్దేశించి వాళ్ల బామ్మ పాత్రలో పోషించిన రోహిణి హట్టంగడి చెప్పే ఈ డైలాగ్ కు తగ్గట్లే శుక్రవారం లోక్ సభను చూసినప్పుడు మనసులో ఒక్కసారి ఫ్లాష్ కావటం ఖాయం. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశ పెట్టిన మోడీ సర్కారు.. బిల్లును పాస్ చేయించుకోవటం మీద కంటే కూడా.. తాము అనుకున్నది అనుకున్నట్లుగా జరగాలన్న మొండితనాన్ని ప్రదర్శిస్తే.. మీకే అంత ఉంటే.. మాకెంత ఉండాలన్నట్లుగా విపలు వ్యవహరించాయి. మొత్తంగా చూసినప్పుడు సామాన్యుడి కోణంలో.. 'సరిపోయారు ఇద్దరు' అనుకోకుండా ఉండలేని పరిస్థితి. అంటే..అక్కడికే వస్తున్నాం. ఒక కీలకమైన బిల్లును ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశ పెట్టటానికి ముందు.. అందుకు తగ్గట్లు రంగాన్ని సిద్ధం చేయాలి. తాము ప్రవేవ పెట్టే బిల్లు ఉద్దేశాన్ని అందరికి కాకుండా..కీలక విపలకు వివరించాలి. సదరు బిల్లుతో జరిగే లాభం ఏంటి? నివారించే నష్టం ఏమిటి? అన్న విషయాల్ని చెప్పాలి. అనవసరమైన ఇష్యూస్ కు చెక్ పెట్టేలా ఉన్నప్పుడు.. ఆ విషయాన్ని వారితో చెప్పి.. మీ సలహాలు.. సూచనలు చెప్పండని కోరితే మరింత బాగుంటుంది. కానీ.. 131వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశ పెట్టిన టైం.. విధానాన్ని చూస్తే.. మాకు బలం ఉంది.. అవసరమైన బలాన్ని అరువు తెచ్చుకుంటామన్న రీతిలో వ్యవహరించిందే తప్పించి..విపలు మొత్తాన్ని కాకున్నా.. బిల్లు పాస్ అయ్యేందుకు అవసరమైన వారిని కలుపుకుపోయే తీరును ప్రదర్శించలేదు. పద్ధతి ప్రకారం చేయాలంటే ఎంత కాలం పడుతుంది? అన్నింటికి మించి.. మూడు బిల్లులను ఒకేసారి తెర మీదకు తీసుకొచ్చి.. అసలు అంశాన్ని పక్కన పెట్టి.. కొసరు అంశాన్ని.. ఇప్పటికే పాస్ అయిన మహిళా బిల్లుకు సంబంధించిన కొంత మార్పులు చేసి.. మళ్లీ తెర మీదకు తీసుకొచ్చిన వైనం చూస్తే.. మేం అనుకున్నది చేస్తాం.. మీతో

## //ఎడిటోరియల్//

మాకు సంబంధం లేదన్నట్లుగా మోడీ అండ్ కో విపలకు తమదైన సందేశాన్ని ఇచ్చారని చెప్పాలి. నిజానికి ఈ తీరే.. 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై పీటముడి పడేలా చేసిందని చెప్పాలి. విషయాన్ని సూటిగా.. స్పష్టంగా చెబితే సరిపోయేది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వెనుక ఉద్దేశాలు కీలక విపలకు వెల్లడించకుండా.. తమకున్న బలాన్ని చూపిస్తూ.. బ్యాక్ డోర్ తరహాలో వ్యవహరించిన తీరు పలు విపక్ష పార్టీలకు మండేలా చేశాయి. అందుకే.. మొండి మోడీకి తమదైన షాక్ ఇచ్చేందుకు ఆత్రుతగా ఉన్న సదరు పార్టీలు ఆ పనిని విజయవంతంగా పూర్తి చేశాయని చెప్పాలి.

ఏ మాటకు ఆ మాట చెప్పాలంటే డీలిమిటేషన్ విషయంలో.. మోడీ సర్కారు ప్రతిపాదించిన 50 శాతం సీట్ల పెంపు.. అందరికి ఆమోదయోగ్యమైన మార్గంగా చెప్పాలి. కానీ.. ఆ విషయాన్ని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మొదలు.. మిగిలిన పార్టీలకు ఆ విషయాన్ని అర్థమయ్యేలా చెప్పటం.. అనవసర గందరగోళాన్ని క్రియేట్ చేయటం.. వివరాల్ని పూర్తిగా షేర్ చేసుకోకపోవటం.. విపక్ష రాజకీయ పార్టీలు సైతం కొన్ని కీలక అంశాల్లో కలిసి నడుద్దామన్న రీతిలో కేంద్రం వ్యవహరించలేదు. ఈ తీరే..శుక్రవారం సభలో రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయేలా చేసిందని చెప్పాలి. మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు జరిగిన పరిణామాల్ని చూస్తే.. విపనికి తగిన మర్యాద ఇవ్వటం..కీలకమైన నిర్ణయాల్లో వారిని సైతం పాత్రధారులు చేసే విషయంలో వైఫల్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుందని చెప్పాలి. ఇదంతా చూస్తే.. మొండి మోడీకి వీగిపోయే బహుమతిని విపలు 131వ రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో ఇచ్చాయని చెప్పక తప్పదు. ఇప్పటికైనా మొండి మోడీ తన తీరును కాస్తంత మార్చుకుంటే బెటర్. లేదంటే.. ఇలాంటి ఎదురుదెబ్బలు మరిన్ని ఎదురుచూస్తుంటాయన్న విషయాన్ని ఆయన గుర్తిస్తే మంచిది.

## నిశ్శబ్ద పోరాటం

మగాడి జీవితమో..
నిశ్శబ్ద ఆరాట పోరాటం
పిల్లాడిగా ఆటపాటలు
తండ్రి వేలు పట్టి నడకలు
అమ్మ ఒడి కన్నీటిని తుడిచే గుడి !
అమ్మ ఒడి లోంచి బడిలోకి..
బతుకు అర్థంతో పాటు..
అర్థాన్ని ఆర్జించే జ్ఞాన సమపార్జ
ఉద్యోగ ఉపాధుల వేటలు
జీవనోపాధికి ఏదో ఒక వృత్తిలో మునకలు !
పెళ్లితో తలపై కుటుంబ భారం
ఎదిగే కొద్దీ తన ఇష్టాల్ని..
చంపుకొని కుటుంబ నవ్వుల కోసం..
అలుపెరుగ
అవిశ్రాంత పరుగులు చేస్తూ..
గెలుపోటముల నడుమ నలిగి పోతాడు !
భర్త, తండ్రి అయ్యాక అతనో డైరీ మాత్రమే
తన డైరీ పేజీల్లో ఖర్చులు, బాధలే మరి
చెమట వరదల పెట్టుబడితో..
కుటుంబ నవ్వుల పంటను సాగు చేస్తూ..
అప్పులు, నొప్పులతో ఒంటరై పోతాడు !
తన రెక్కల కింది పెరిగిన పిల్లలు..
ఎదిగి ఎగిరి పోయాక ఒంటరై పోయి..
ఆలి ఒడిలో పిల్లాడిలా ఒరిగి పోతాడు
జీవితాంతం అందరి కోసం బతికి..
చివరగా జ్ఞాపకాలతో మిగిలిపోతాడు !
తను ఎన్నిసార్లు ఓడినా..
కుటుంబం గెలుపును కోరుకుంటూ..
కన్నీటిని కలల సాగుకు వాడుకుంటూ..
చెమట చుక్కలతో సాఫల్య స్నానం చేస్తూ..
ఒంటరిగా వచ్చి ఒంటరిగానే నిష్క్రమిస్తాడు !

**-మధుపాళీ, 9949700037**

# అతి పెద్ద, అతి ప్రధాన అవయవం - కాలేయం




## మెట్రో తెలంగాణ చావడి




కాలేయం లేదా లివర్ అనేది శరీర అవయవాల్లో అతి పెద్దది మాత్రమే కాకుండా అత్యంత ప్రధానమైనదిగా వైద్య రంగం వర్గీకరించింది. సక్రమ జీవ వ్యవస్థ కొనసాగింపు, విష పదార్థాలను వడపోసి విసర్జించడం, అత్యవసర జీవ పదార్థాలను తయారుచేయడం, జీర్ణ వ్యవస్థ నుంచి పోషకాలతో నిండిన మంచి రక్తాన్ని తీసుకొని శరీర అవయవాలకు సరఫరా చేయుట లాంటి 500లకు పైగా విధులను నిర్వహిస్తూ మనకు నిత్య ఆరోగ్య సౌభాగ్యాన్ని కాలేయం అందిస్తున్నది. మన చెడు అలవాట్ల ప్రభావం ప్రత్యక్షంగా కాలేయం మీదనే పడుతుందనే కనీస జ్ఞానాన్ని మనం కలిగి ఉంటూ, లివర్ ఆరోగ్యమే మన ఆరోగ్యమని తలిచి జీవనశైలినా మార్చుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది కాలేయ సంబంధ వ్యాధులతో చనిపోతున్నారని, మరణానికి కారణమైన వ్యాధుల్లో లివర్ వ్యాధులు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. అన్ని వయస్సుల వారిలో దాదాపు 30 శాతం మందిని కాలేయ సంబంధ రుగ్మతలు వేధిస్తున్నట్లు అంచనా వేస్తున్న వేళ మన కాలేయాన్ని మనమే రక్షించుకోవడం అత్యవసరమని గమనించాలి. నినిఆహారమే ఔషధం - కాలేయ ఆరోగ్యమే మహాభాగ్యం : శరీరానికి శక్తినిచ్చే కేంద్రంగా విలక్షణ విధులను నిర్వహిస్తున్న కాలేయం పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 19 ఏప్రిల్ రోజున "ప్రపంచ కాలేయ దినం" లేదా "వరల్డ్ లివర్ డే" పాటించడం జరుగుతున్నది. 2026 ప్రపంచ కాలేయ దినం ఇతివృత్తంగా "మంచి అలవాట్లతో కాలేయ ఆరోగ్యం (సాలిడ్ హాబిట్స్, (స్టాంగ్ లివర్)" అనబడే అంశాన్ని తీసుకొని విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మన తీసుకునే ఆహారమే మన లివర్ ఆరోగ్యానికి లేదా అనారోగ్యానికి హేతువుగా మారుతుందని గమనించాలి. నినికాలేయ అనారోగ్యానికి కారణాలు, లివర్ వ్యాధి లక్షణాలు: ఆల్కహాల్ సేవనం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు, స్థూలకాయం, అనవసర ఔషధాల దుష్ప్రభావం, జన్యుపరమైన అంశాలు, దీర్ఘకాలిక అనారోగ్యాల కారణ జీవనశైలి లాంటి అంశాలు కాలేయ అనారోగ్యానికి హేతువులు అవుతాయని గమనించాలి. దురలవాట్లు పెరిగి పెరిగి ఫ్యాటీ లివర్, హెపటైటిస్ (కామెర్లు), లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ లాంటి ప్రాణాంతక కాలేయ అనారోగ్యాల్లో కలుగుతాయి. చెడు అలవాట్లు మితిమీరితే కాలేయం దీర్ఘకాలిక అలసట అనుభవంలోకి రావడం, చర్మం/కండ్లు పసుపు పచ్చగా మారడం, కడుపు నొప్పి లేదా వాపు రావడం, అకారణంగా బరువు తగ్గడం, ఆకలి మందగించడం, మూత్రం ముదురు పసుపు రంగులోకి మారడం, చర్మ దురద లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి. నినికాలేయ ఆరోగ్య పరిరక్షణకు చిట్కాలు: మన జీవనశైలిలో పలు మార్పులు చేసుకొన్నపుడు మన కాలేయం ఉత్తేజితం కావడం, ఆరోగ్యం సమకూరడం కలుగుతుంది. నిత్యం శారీరక వ్యాయామం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఆల్కహాల్ సేవన దురలవాటుకు దూరంగా ఉండడం, విష పదార్థాలకు ఎక్స్‌పోజ్ కాకుండా ఉండడం లాంటి అంశాలు మన కాలేయ ఆరోగ్యానికి పునాదులుగా మారతాయి. సమతుల పోషకాహారం తీసుకోవడంతో లివర్ సంబంధ అనారోగ్యాలైన కాలేయ వాపు, కాలేయ రుగ్మతలు పూర్తిగా పలుచబడి మానవ శ్రేయస్సుకు ఊతం ఇస్తాయి. కాలేయ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అంశాలు, కాలేయ రుగ్మతలకు సంబంధించిన రోగ లక్షణాలు, ఆరోగ్యవంతమైన లివర్‌కు తీసుకోవలసిన జాగ్రత్తలు లాంటి విషయాల్లో కనీస అవగాహన కలిగి మన కాలేయాన్ని, మన ఆరోగ్యాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుందాం, కాలేయ చురుకుదనానికి సదలవాట్ల దివ్య జీవనశైలి ఔషధాలను అందిద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# మెట్రో ఇలవేల్పు

## కాలభైరవ స్వామి దర్శనం ..



కాశీ నగరం అంటేనే మోనికి మార్గం. అక్కడ విశ్వనాథుడిని దర్శించుకోవడం ఎంత ముఖ్యమో, క్షేత్ర పాలకుడైన కాలభైరవ స్వామిని కొలవడం కూడా అంతే ముఖ్యం. ఏలినాటి శని లేదా ఇతర శని దోషాలతో ఇబ్బంది పడేవారు కాశీలోని కాలభైరవుడిని దర్శించుకుంటే ఆ సమస్యలన్నీ తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆధ్యాత్మికత ఉట్టిపడే ఈ పుణ్యక్షేత్ర విశేషాలు, శని దోషాల నివారణలో కాలభైరవుడి ప్రాముఖ్యత గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

కాశీ క్షేత్ర పాలకుడు కాలభైరవుడు: కాశీ క్షేత్రానికి రక్షకుడిగా కాలభైరవ స్వామిని భావిస్తారు. కాశీ యాత్ర చేసేవారు విశ్వేశ్వరుడిని దర్శించుకున్నాక, తప్పనిసరిగా కాలభైరవ స్వామిని దర్శించుకోవాలని పెద్దలు చెబుతుంటారు. ఈ స్వామిని దర్శించుకోకపోతే కాశీ యాత్ర సంపూర్ణం కాదని అంటారు. ఇక ఆయన అనుజ్ఞ ఉంటేనే కాశీలో ప్రశాంతంగా ఉండగలమని భక్తుల నమ్మకం. శని దోషాల నుంచి విముక్తి: జాతకంలో శని ప్రభావం వల్ల కష్టాలు ఎదుర్కొనే వారికి కాలభైరవ దర్శనం ఒక అద్భుతమైన పరిహారం. ముఖ్యంగా ఏలినాటి శని, అష్టమ శని నడుస్తున్న వారు ఇక్కడ స్వామివారిని దర్శించుకుని నల్లని దారాన్ని కట్టుకుంటే గ్రహ దోషాల తీవ్రత తగ్గుతుందని పండితులు చెబుతుంటారు. ఇక స్వామివారి ఉగ్ర రూపం దుష్ట శక్తులను పారద్రోలి, భక్తులకు రక్షణ కల్పిస్తుంది. అన్నపూర్ణమ్మ ఆశీస్సులు: కాశీలో కేవలం శివుడు మాత్రమే కాదు, అన్నపూర్ణా దేవి ఆలయం కూడా ఎంతో ప్రసిద్ధి. ఈ తల్లిని దర్శిస్తే జీవితంలో ఆహారానికి, సౌభాగ్యానికి లోటుండదని చెబుతారు. ఇక భక్తులు ఇక్కడ అమ్మవారిని కొలిచి, తమ ఇల్లూ ఒళ్లూ చల్లగా చూడాలని వేడుకుంటారు.

# తిరుమల - మాడ వీధి అంటే ఏంటి? వేదాల ప్రతిరూపంగా వెలసిన పవిత్ర ప్రదక్షిణ మార్గాలు





కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందింది. శ్రీనివాసుడు అర్చావతారంగా వెలసి ఉన్న గర్భాలయాన్ని ఆనంద నిలయం అని అంటారు. శ్రీనివాసుని ఆలయం చుట్టూతా ఉన్న నాలుగు వీధులను పవిత్ర మాడ వీధులని అంటారు. శ్రీవారికి ప్రతిరోజూ జరిగే ఉంజల్ సేవ, బ్రహ్మోత్సవాలు మొదలుకుని ఇతర సేవల్లో మలయప్పస్వామి తన ఉభయ దేవేరులతో కలిసి ఈ మాడ వీధుల్లోనే ఊరేగుతాడు. పరమ పవిత్రమైన ఈ మాడ వీధుల్లో భక్తులు మొదలుకుని, అర్చకులతో సహా ఎవరూ పాదరక్షలు ధరించరు. ఇది ఆలయ సంప్రదాయం. అసలు ఇంతకూ ఈ మాడ వీధులకు అంతటి పవిత్రత ఎలా వచ్చింది? మాడ వీధుల చరిత్ర ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

మాడ వీధులనే పేరు ఇలా వచ్చింది?

తమిళంలో ఆలయానికి చుట్టూ అర్చకులు నివసించే ఇళ్లు ఉన్న వీధులను పవిత్రంగా భావించి 'మాడాం' అని పిలుస్తారు. ద్రవిడ సంప్రదాయం అధికంగా ఉన్న తిరుమలలో ఈ 'మాడాం' అనే పదం కాలక్రమేణా మాడవీధులు గా మారింది.

మాడ వీధుల చరిత్ర

వేదాలే వీధులుగా

తిరుమల ఆలయం చుట్టూ ఉన్న నాలుగు మాడ వీధులను నాలుగు వేదాలకు ప్రతీకలుగా భావిస్తారు. హిందూ సంప్రదాయం ప్రకారం వేదాలు ఎంత పవిత్రమో ఈ మాడ వీధులు కూడా అంతే పవిత్రం. నాలుగు మాడ వీధుల గురించి వివరంగా తెలుసుకుందాం.

తూర్పు మాడ వీధి

శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్నదే తూర్పు మాడ వీధి. శ్రీవారి ఆలయం ముందు నుంచి పుష్కరిణి వరకుండే వీధిని తూర్పు మాడ వీధి అంటారు. ఒకప్పుడు పుష్కరిణి గట్టు పైన కూడా ఇళ్లుండేవి. ఈ వీధిలోనే శ్రీవారి కొయ్య రథం ఉండేది. శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉండే వీధిని సన్నిధి వీధి అంటారు. ఒకప్పుడు సన్నిధి వీధి, వేయికాళ్ల మండపం ఉండేవి. సన్నిధి వీధికి ఇరు ప్రక్కలా అంగళ్లు ఉండేవి. ఈ వీధికి ప్రారంభంలో గొల్ల మండపం, చివరలో బేడి ఆంజనేయస్వామి గుడి ఉండేవి. క్రీ.శ. 1464 నాటి శాసనం ప్రకారం ఎర్రకంప దేవకుమారుడు సాళువ మల్లయ్య దేవ మహారాయ వెయ్యి కాళ్ల మండపం కట్టించారు. ఆలయ విస్తరణలో టీటీడీ వారి మాస్టర్ ప్లాన్ లో భాగంగా కళా నైపుణ్యం గల చారిత్రాత్మక కట్టడం వెయ్యి కాళ్ల మండపం తొలగించడం జరిగింది.

దక్షిణ మాడ వీధి

శ్రీవారి ఆలయానికి కుడివైపు ఉన్నదే దక్షిణ మాడ వీధి. ఈ వీధిలోనే తిరుమల నంబి గుడి ఉంది. దీని పక్కనే ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి శ్రీవారి ఆలయానికి చేరే వంతెన ఉంది. ఈ వంతెన కిందే ఒకప్పుడు గుర్రాల పాక ఉండేదట. శ్రీవారి దర్శనార్థం కొండకు వచ్చిన రాజుల గుర్రాలను అక్కడ కట్టివేసేవారు! ఈ వీధి మొదట్లో అంటే సరిగ్గా శ్రీవారి ఆలయానికి ఆగ్నేయంలో 'ఊంజల్ మండపం' ఉంది. ఇది వరకు శ్రీవారికి ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవ ఈ మండపంలోనే జరిగేవి. ప్రతిరోజూ సాయంత్రం శ్రీనివాసుడు తన ప్రియ సఖులతో ఈ మండపంలోనే ఊయల ఊగుతూ భక్తులకు కనువిందు చేసేవాడు. ప్రస్తుతం ఈ ఉంజల్ మండపాన్ని ఆలయం ముందున్న విశాల ప్రాంగణంలోకి మార్చటం జరిగింది. తిరుమల నంబి గుడి తర్వాత 'ఉగ్రాణం' అనగా శ్రీవారి ప్రసాదాలు తయారీకి అవసరమైన సరుకులు నిల్వ ఉంచే ప్రదేశం ఉంది.


పడమర మాడ వీధి

శ్రీవారి ఆలయానికి వెనక వైపున ఉన్నదే పడమరమాడ వీధి. ఈ పడమర మాడ వీధిలోనే ఒకప్పుడు ఎన్నో మఠాలు, సత్రాలు ఉండేవి. ప్రస్తుతం తిరుమల చిన జీయర్ స్వామి మఠం, కర్ణాటక కల్యాణ మండపం, వసంత మండపం ఉన్నాయి. పడమర మాడ వీధి ప్రారంభంలోనే అనంతాళ్వారు తోట ఉంది.

ఉత్తరమాడ వీధి

శ్రీవారి ఆలయానికి ఎడమ వైపు ఉన్నదే ఉత్తరమాడ వీధి. ఇక్కడే శ్రీవారి పుష్కరిణికి పడమటి వైపున పాత పుష్కరిణి ఉండేది. విజయనగర రాజుల పాలన కాలంలో అచ్యుతరాయలు 16వ శతాబ్దంలో ఈ పుష్కరిణిని మళ్లీ తవ్వించి 'అచ్యుతరాయ కోనేరు' అని పేరు మార్చాడని చెబుతారు. కొందరు ఆ పేరుతో మరో కోనేరు తవ్వించాడంటారు. ఏది ఏమైనా ఇది శ్రీవారి పుష్కరిణి గానే ప్రసిద్ధి గాంచింది.

# పాలమూరులో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ,శ్రీహరి , జిల్లా కలెక్టర్



మెట్రో న్యూస్ మహబూబ్నగర్ (బ్యూరో) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా,బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర పశు సంవర్ధక,, పాడి అభివృద్ధి,మత్స్య ,క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిపంచవటి విద్యాలయం లో మానవ హారం లో "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ నుమంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్,పార్క్,లోట్రాఫిక్,రూల్స్,సిగ్నల్స్ ,జీబ్రా,క్రాసింగ్ ,స్కూల్ హాస్పిటల్ జోన్,యూటర్న్ తదితర వాటిపై విద్యార్థులు అవగాహన కల్పించారు. పంచవటీ విద్యాలయం రోడ్ సేఫ్టీ అవేర్నెస్ లో భాగంగా హెల్త్ క్యాంప్, ఐ క్యాంప్ ను ప్రారంభించారు.. సిపిఆర్ పై అవగాహన కల్పించారు.రోడ్డు నిబంధనలు పాటిస్తాం ప్రమాదాలను తగ్గిస్తాం అని విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించిన మంత్రులు..తొలుతమహబూబ్ నగర్ ఎం.వి.ఎస్ డిగ్రీ కాలేజీ నుండి పంచ వటి విద్యాలయం వరకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ వాహనదారులతో కలిసి బైక్ ర్యాలీ చేసిన మంత్రులురోడ్డు ప్రమాదాలు జరిగితే కుటుంబాలు పడే ఇబ్బందులు ఇంటి పెద్దను కోల్పోతే పిల్లలు పడే కష్టాల పై నృత్యాల ద్వారా వివరించిన విద్యార్థులురోడ్డు నిబంధనలు పాటిస్తామని ,రోడ్డుప్రమాదాలు జరగకుండా తమ కర్తవ్యాలు నిర్వహిస్తామని విద్యార్థులతో రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్..ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కూచుకుళ్ళదామోదర్ రెడ్డి,ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ, మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ రాష్ట్రమైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ,జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా,ఎస్.పి.డి జానకి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి,జిల్లా ఒలింపిక్ అసో సియేషన్ అధ్యక్షులు వెంకటేష్,


జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్,డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డా. ఎన్. వాణీ,డి.టి.సి రఘు,ఇతర ముఖ్య నేతలు, అధికారులు

## పలు కార్యక్రమాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



నాగర్ కర్నూల్ (మెట్రో న్యూస్:ఏప్రిల్ 18) నియోజకవర్గంలోని తాడూరు మండలంలో శనివారం నాడు జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్యాం ప్రసాద్ లాల్ పలు కార్యక్రమాలను సందర్శించారు. మండలంలోని గ్రామపంచాయతీ సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా గ్రామ పంచాయతీలోని నర్సరీని పరిశీలించారు. గ్రామపంచాయతీలో పురోగతిలో ఉన్న, పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఆయన స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ, ఇంటిని తక్కువ ఖర్చుతో, నాణ్యతతో నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించబడుతున్న జనగణన శిక్షణ కార్యక్రమం సందర్శించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తో పాటు తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ఏపీఓ, ఈసి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

### ఈ నెల 20న కలెక్టరేట్ భవన్ లో మహాత్మా బసవేశ్వరా జయంతి ఉత్సవాలు...



నాగర్ కర్నూల్ బ్యూరో:---( మెట్రో న్యూస్:ఏప్రిల్ 18)నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గర గల కలెక్టరేట్ భవన ఆవరణలో ప్రభుత్వపరంగా ఈ నెల 20న సోమవారం ఉదయం 10.30గంటలకు శ్రీ మహాత్మ బసవేశ్వరుని జయంతి వేడుక జరుపనున్నట్లు నాగర్ కర్నూలు జిల్లా వీర శైవ లింగాయత్ లింగ బలిజ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేంచే రాజేష్ తెలిపారు.ఈ కార్యక్రమనికి లింగ బలిజ కులస్తులు,ప్రజా ప్రతినిధులు,స్వామి వారి భక్తులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### రహదారి భద్రతపై అవగాహన.



గద్వాల ఏప్రిల్ 18 (మెట్రో న్యూస్)ఎర్రవల్లి మండలంలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం రహదారి భద్రతపై అరైవ్ ఉ అలైవ్ కార్యక్రమాన్ని ఇటిక్యాల పోలీసులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అల్లంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్,ఇటిక్యాల ఎస్ఐ కే.రవి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పాఠశాల బస్సు డ్రైవర్లు,క్లీనర్లు తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని అలాంటి నిర్లక్ష్యం చిన్నారుల భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందని హెచ్చరించారు.ప్రతి డ్రైవర్ తమ చేతుల్లో పిల్లల భద్రత ఉందని గుర్తుంచుకుని క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని తెలిపారు.మరియు సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రమాదాలను నివారించడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి,కరస్పాండెంట్ మధులిక రెడ్డి,ప్రిన్సిపాల్ సుధీర్ కుమార్,ఉపాధ్యాయులు,డ్రైవర్లు,క్లీనర్లు పాల్గొన్నారు.

### తెలంగాణలో అత్యధిక జనాభా మాదిగలదే. మాదిగలకు రావాల్సిన వాటా వెంటనే ఇవ్వాలి. ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు డిమాండ్.



నాగర్ కర్నూల్ రూరల్:----( మెట్రో న్యూస్: ఏప్రిల్ 18)తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా మాదిగలదని ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన నివేదిక స్పష్టంగా కనిపిస్తున్నారని మాదిగలకు దక్కల్సిన మాట వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గుడిగానిపల్లి రాజు, కరిగిల్ల దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బాబు జాగ్జీవన్ రామ్ భవనంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడిగానిపల్లి రాజు మాదిగ ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు కరిగల దశరథం మాదిగ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా మంద కృష్ణమాదిగ చెబుతున్న నిజం ఇప్పుడు అధికారిక గణాంకాలతో బయటపడింది.అయితే ఈ స్పష్టమైన వాస్తవాన్ని తెలిసికొని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజ రిజర్వేషన్ల వర్గీకరణలో మాదిగలకు తీవ్రమైన అన్యాయం చేసింది.జనాభాకు అనుగుణంగా కనీసం 10 నుంచి 11 శాతం రిజర్వేషన్ వాటా ఇవ్వాల్సిన ప్రభుత్వం,తక్కువ శాతం కేటాయించడం మాదిగలపై స్పష్టమైన వివక్షకు నిదర్శనం.ప్రభుత్వ లెక్కలే మాదిగలకు అన్యాయం జరిగిందని చెబుతున్న ఈ పరిస్థితిలో ఇంకా మౌనం వహించడం మాదిగ సమాజంపై మోసం చేయడమే.వెంటనే రిజర్వేషన్ల వాటాను పెంచి మాదిగలకు న్యాయం చేయాలి.మాదిగల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని బలహీనపరచేందుకు,మాదిగ జాతిలోనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ 9% సరిపోతుందని చెప్పడం అత్యంత దురదృష్టకరం. ఇలాంటి జాతి ద్రోహులకు మాదిగ సమాజంలో మేధావులమని చెప్పుకునే నైతిక హక్కు లేదు.రాష్ట్రంలోనే అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు శాసన మండలి, లోక్‌సభ,రాజ్యసభలలో ఒక్కరికి కూడా ప్రాతినిధ్యం కల్పించకపోవడం కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బయటపెట్టింది లేనిపక్షంలో మాదిగ సమాజం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతుంది.ఇటీవల దేశ ప్రధాన మంత్రి ద్విశత జయంతి కార్యక్రమాలు రెండు సంవత్సరాలుగా నిర్వహించడం కోసం ప్రధాన కమిటీ లో వివిధ రాష్టాల ముఖ్య మంత్రులు, కేంద్ర మంత్రుల తో పాటు గౌరవ పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ పేరు నిరహించడం యావత్తు మాదిగ జాతి గౌరవాన్ని గుర్తించిదని ప్రధాని నరేంద్ర మోడీ మాదిగలను గుండెలో పెట్టుకొని గుర్తిస్తున్నారని అందుకు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఎంఎస్పి పార్టీ జిల్లా నాయకులు గూట విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏడెల్లి అంజి మాదిగ, ఎమ్మార్పీఎస్,జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి సిద్దు మాదిగ ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా కమిటీ నాయకులు రాజమౌళి మాదిగ కొండూరు రాములు మాదిగ నలిగంటి నాగన్న మాదిగ బత్తిని పరమేష్ మాదిగ యాకోబు మాదిగ రామకృష్ణ మాదిగ మల్లేష్ మాదిగ తదితరులు.

## రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.



గద్వాల ఏప్రిల్ 18 మెట్రో. న్యూస్గద్వాల జిల్లా కేంద్రంలో రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శనివారం ప్రారంభించారు.టి.టి.డి కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ఆయన రిబ్బన్ కటింగ్ చేసి ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి నాయకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ప్రజలకు చల్లని తాగునీరు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్పర్సన్ జయలక్ష్మి నర్సింహులు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ నల్ల హనుమంతు,మాజీ చైర్మన్లు గట్టు తిమ్మప్ప,మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబూ రామన్ గౌడ్, జిల్లా సీనియర్ నాయకుడు గడ్డం కృష్ణ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్,వైస్ చైర్మన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షయ తృతీయ లో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలి

### గ్రామస్థాయిలో చైల్డ్ మ్యారేజ్ ప్రొఫెషన్ ఆఫీసర్ బాధ్యత చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వై లక్ష్మణరావు





మెట్రో న్యూస్ ఎప్రిల్ 18లింగాలఅక్షయ తృతీయ లో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ వై లక్ష్మణరావు అన్నారు. లింగాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో యాక్సెస్ టు జస్టిస్, కోనేరు ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అక్షయ తృతీయ లో ఎక్కువగా వివాహాలు జరుగుతాయని అందులో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరము కలిసికట్టుగా ఉండి జరగకుండా చూసుకోవాలని మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీకి వారు పిలుపునిచ్చారు . గ్రామస్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమిటీ విజయవంతంగా పనిచేసినప్పుడు బాల్య వివాహాలు రహిత గ్రామంగా తీర్చి దిద్దిన వారము అవుతావని వారన్నారు. అన్ని శాఖల అధికారులు సమద్వయంతో పనిచేసి గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత తమపై ఉండదన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఓ రాముడు. డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. మండల విద్యాధికారి బషీర్ అహ్మద్. ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ. సఖి సెంటర్ అరుణ. హెల్త్ సూపర్వైజర్. మరియు కోనేరు సంస్థ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు. జాకీర్ హుస్సేన్. సురాపూర్ గ్రామ సర్పంచ్ శేఖర్ . జిలుగుపల్లి గ్రామ సర్పంచ్ రవీందర్ నాయక్. జి పి ఓ లు. పంచాయతీ కార్యదర్శులు. అంగన్వాడీ కార్యకర్తలు. పద్మ, సంధ్యారాణి ఆశా కార్యకర్తలు. ఇందిర తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కు అందజేత



మెట్రో న్యూస్ వెల్దండ: మండల పరిధిలోని చౌద ర్పల్లి గ్రామానికి చెందిన లోడిగా సాయికు మార్ మంజూరు అయిన 43,వేల ముఖ్య మంత్రి సహా యనిధి చెక్కును జంగయ్య యాదవ్ యువ సేన సభ్యులు అందజేసారు.ఈ కార్య క్రమంలో జక్కు ల చిన్న జంగయ్య యాదవ్ యువసేన సభ్యులు మల్లేష్ యాదవ్,కొండల్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దుబ్బల వెంకటయ్య వార్డు సభ్యులు దువ్వాసి జగన్,దువ్వాసి శ్రీశై లం,భగవాన్ రెడ్డి,తదిత రులు ఉన్నారు.

### ఆలయ అభివృద్ధికి సర్పంచ్ రోజా అరుణ్ నాయక్ సహకారం



మెట్రో న్యూస్ వెల్దండ: మండల పరిధిలోని అల్లం తోట బావి తండా సర్పంచ్ ఇస్లావత్ రోజా అరుణ్ నాయక్ శ్రీ శ్రీశ్రీ దేనా దాదా నాయక్ ఆలయం చుట్టూ 40 వేల రూపాయలతో గ్రానెట్ రాళ్లను అందజేశారు.సర్పంచ్ కు ఎం జి కాలనీ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

### నేటి నుంచి మే 5 వరకు మండల స్థాయి జనగణన శిక్షణ కార్యక్రమం. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.

మెట్రో న్యూస్ అచ్చంపేట (ఏప్రిల్ 18):ఈనెల 18వ తేదీ శనివారం నుంచి మే 5 వరకు మొదటి విడత మండల స్థాయి జనగణన శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ భద్ర సంతోష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన ఏన్యామరేటర్లు సూపర్వైజర్లకు ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రత్యేక మార్గదర్శకాలు అందించనున్నట్లు తెలిపారు.

### ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ నివారణకు వేసవి జాగ్రత్తలు పాటించాలి

మెట్రో న్యూస్ బిజినపల్లి 18 ఏప్రిల్ మండలం పాలెం గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ సూచించారు ఉపాధిహామీ కూలీలు ఉదయమే పనికి వెళ్లి మధ్యాహ్నం 11గంటల లోపల ఇంటికి లేదా చెట్ల నీడకు చేరుకోవాలని సూచించారు వేసవిలో తెల్లని వదులైన దుస్తులు ధరించాలని తలపై టోపీ లేదా టవల్ చుట్టుకోవాలని సూచించారు మధ్యాహ్నం 11గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎట్టి పరిస్థితులలో బయట తిరుగవద్దని తెలియజేశారు తరచూ దాహం వేసిన వేయకపోయినా ప్రతి గంటకు ఒకసారి 300 ఎశ్రీ వాటర్ తీసుకోవాలని అదేవిధంగా వాటర్ మిలన్ ఖరీబుజ్జ దానిమ్మ జామ అరటి పండ్లను ఎక్కువగా తీసుకోవాలని కొబ్బరి బోండాలు మజ్జిగ ఎక్కువగా త్రాగాలని సూచించారుఎవరికైనా వడదెబ్బ కలిగినటువంటి ఉండే లక్షణాల గురించి వివరిస్తూ తలనొప్పి జ్వరము వికారము వాంతులు కడుపులో నొప్పి నీళ్ల విరేచనాలు శ్వాస ఎక్కువగా తీసుకోవడం బీపీ తగ్గిపోవడం పై లక్షణాలు ఏవైనా కనిపించినట్లయితే తక్షణమే 108 వాహనానికి సమాచారం అందించి హాస్పిటల్ కి వెళ్లినచో ప్రాణాపాయం నుండి కాపాడడానికి ఎక్కువ అవకాశాలున్నట్లు తెలిపారు వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే చల్లటి గుడ్డతో నొసటి పై తూడ్చుతూ చల్లటి ప్రదేశంలో బాగా గాలి వెల్తురు వచ్చేటట్లు చూడాలి ఒక లీటరు నీటిలో ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ కలిపి త్రాగించాలిఈసారి ఎండలు విపరీతంగా ఉంటాయని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు కాబట్టి వడదెబ్బ కు గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాలు కాపాడుకోవాలని సూచించారు వడదెబ్బ ముఖ్యంగా చిన్నపిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు దీర్ఘకాలిక వ్యాధులైన షుగరు బిపి వంటి వ్యాధులు కలవారు వడదెబ్బకు త్వరగా గురయ్యే అవకాశం ఉన్నట్టు హెల్త్ అసిస్టెంట్ తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ ఈవో జె శ్రీనివాసులు ఉపసర్పంచ్ గోవిందు శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ అభేద వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏఎన్ఎంలు గజవర్ధనమ్మ, మల్లిక ఆశ ఆశా పార్వతి వరలక్ష్మి పాల్గొన్నారు

# వామ్మో..సింగరేణి ఫిల్టర్ బెడ్లు..!





## తట్టలు తట్టాలుగా పేర్కొన్న నాచు శుభ్రతను గాలికి వదిలేసారా నీటి ఫిల్టర్ కు ఇసుకను ఉపయోగిస్తున్నారా లేదా..? కొరవడిన పర్యవేక్షణ

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(మెట్రో న్యూస్): సింగరేణి ఫిల్టర్ బెడ్లు భయంకరంగా కనిపిస్తున్నాయి. ఈ ఫిల్టర్ బెడ్ లలో భారీగా నాచు పేరుకుపోయి ఉండడం మూలంగా ఆందోళన కలిగిస్తుంది. నీటిలో పేరుకుపోయిన నాచును ఎప్పటికప్పుడు తీసివేయడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుంది. సింగరేణి నీటి ఫిల్టర్ బెడ్లపై పర్యవేక్షణ కొరవడిన కారణంగానే అవి అద్వానంగా మారినట్లుగా ఆరోపణలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో ఉన్న సింగరేణి ఫిల్టర్ బెడ్లు భయంకరంగా ఉన్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. సింగరేణి కార్మిక ప్రాంతాలకు ఈ ఫిల్టర్ బెడ్ల ద్వారానే నీటిని సరఫరా చేస్తుంటారు. అలాంటి ఫిల్టర్ బెడ్ లలో నాచుకట్టలు తేలి కనబడుతున్నాయి. ఈ ఫిల్టర్ బెడ్ లను పరిశీలిస్తే వామ్మో ఇలాంటి నీరు తాగుతున్నామా అంటూ భయపడుతున్న పరిస్థితి నెలకొంది. రామవరం పరిధిలోని ఫిల్టర్ బెడ్ ను ఇటీవల సిపిఐ నాయకులు పరిశీలించి స్వచ్ఛమైన నీటిని కార్మికవాడలకు అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. అంతేకాకుండా ఫిల్టర్ బెడ్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ఫిల్టర్ బెడ్ లో నీటిని ఫిల్టర్ చేసేందుకు గోదావరి ఇసుకను వాడాలని డిమాండ్ చేస్తూ అధికారులకు సైతం వినతిపత్రం అందించారు.

ఫిల్టర్ బెడ్ల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలి...

సింగరేణి మంచినీటి ఫిల్టర్ బెడ్ల వద్ద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సూచిక బోర్డుల మీద ఫిల్టర్ బెడ్డును శుభ్రం చేస్తున్న తేదీలను రాయడంతో పాటు ఇసుకను కూడా అందులో ఎప్పుడు వేస్తున్నారనే వివరాలను కూడా తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు చేయబడిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి.



ఖమ్మం మెట్రో ఈవెనింగ్ ఏప్రిల్ 18ఖమ్మం నగరంలోని తుమ్మలక్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మిఉషాదీ ముబారక్ పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. నగర మేయర్ పునుకొల్లు నీరజగారు.17, 30, 31, 32, 33, 34, 47 డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసాగా కళ్యాణలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు డోన్ వన్ సరస్వతి, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవి, దుద్దుకూరి వెంకటేశ్వరరావు,ఎంఆర్వో కార్యాలయ అధికారులు లావన్ కుమార్, జమాల్, హైమత్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## గుమ్మడి నగేష్ జన్మదిన వేడుక సందర్బంగా మజ్జిగ పంపిణి



ఖమ్మంమెట్రో ఈవెనింగ్ ఏప్రిల్ 18:. ఖమ్మం నగర ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, ఎలక్ట్రీషినర్ గుమ్మడి నగేష్ జన్మదిన వేడుక సందర్భంగా బురహాన్ పురం, బస్ డిపో రోడ్ వద్ద శనివారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణిచేశారు. ఈ సందర్భంగా 500 మంది కీ మజ్జిగ పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో గుమ్మడి నగేష్, దుస్సా నాగరాజు, జక్కుల వెంకటరమణ, రామకృష్ణ, దుస్సా గోపి, మహేష్,బీ.శివ, బీ.రవి,సిద్దూ, పిచ్చయ్య, బిక్షం, రాజు, కందుకూరి మహేష్, మిల్లు శ్రీనివాస్, నల్లగట్టు మహేష్, కనకపూడి కృష్ణ, తంగెల్ల కార్తిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహా టీవీ ఖమ్మం బ్యూరో రామకృష్ణను పరామర్శించిన డబ్ల్యూజేఐ ప్రతినిధులు

## రామకృష్ణ మామయ్య, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావుకు నివాళి



ఖమ్మంమెట్రో ఈవెనింగ్ ఏప్రిల్ 18: ఖమ్మం జిల్లా మహా టీవీ బ్యూరో ఇంచార్జ్ రామకృష్ణ మామయ్య, ఖమ్మం ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావుకు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా ప్రతినిధులు నివాళులర్పించారు. ఆయన శనివారం బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న యూనియన్ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి తదితరులు ఖమ్మం శివారు ఎస్.ఆర్ హోమ్స్ లోని ఆయన ఇంటికి వెళ్ళి శ్రీనివాస రావు భౌతిక కాయాన్ని సందర్శించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం, శ్రీనివాస రావు అల్లుడు, ఖమ్మం జిల్లా మహా టీవీ బ్యూరో ఇంచార్జ్ రామకృష్ణ, అతని సోదరుడు ఖమ్మం జిల్లా టీవీ9 బ్యూరో ఇంచార్జ్ నారాయణలను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

## మహిళా బిల్లుకు ఆమోదం - డీలిమిటేషన్ వద్దు



మెట్రో ఈవెనింగ్ ఖమ్మం ఏప్రిల్ 18 :డీ లిమిటేషన్ సవరించి అన్ని పార్టీల ఆమోదంతో బిల్లును ప్రవేశపెట్టాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ లో జరిగిన సంఘటన లో భాగంగా మహిళా రిజర్వేషన్ బిల్లును డీ లిమిటేషన్ బిల్లు రెండింటిని బిజెపి మోడీ ప్రభుత్వం హడావుడిగా దొడ్డిదారి నెగ్గించేందుకు , మోసపూరిత ఆలోచన చేసి బిల్లును పాస్ చేయించుకునేందుకు కుట్ర పన్నింది అని వారు ఆరోపించారు. ఇట్టి బిల్లును కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు శ్రీ రాహుల్ గాంధీగారి నేతృత్వంలో అన్ని విపక్ష పార్టీల ను కలుపుకొని జరిగే నష్టాన్ని వ్యతిరేకిస్తూ, విపక్ష పార్టీల ను దేశంలో అన్ని రాష్ట్రాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దక్షిణాది రాష్ట్రాలకి మరియు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా అందరి అభిప్రాయాలను సేకరించి, వారి సలహాలు తీసుకొని బిల్లు పెడితే ఎవరికి నష్టం జరుగ కుండా చూడాలని వారు అన్నారు. గతంలోనే 2023లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి గారి ఆమోదముద్ర పొందింది. వారు సంతకం చేశారు. అట్టి ఆమోదముద్ర పొందిన బిల్లును మరలా తీసుకొచ్చి విపక్ష పార్టీల ను మరియు దేశ ప్రజలను మోసం చేసే విధంగా చీణూా వారు కుట్ర పన్నారు అని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కలవకుంట్ల గోపాలరావు , జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిలారు అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధులు బూర్లె లక్ష్మీనారాయణ, ఏలూరు శ్రీనివాసరావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వీడ్కోలు పార్టీ




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(మెట్రో న్యూస్):శ్రీ రామచంద్ర ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.పద్మ అధ్యక్షతన కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ విద్యా ప్రవీణ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు పార్టీ కార్యక్రమం శనివారం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ వారి భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రకరకాల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించి విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి పాటలు నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. అధ్యాపకులు విద్యార్థులకు భవిష్యత్తు గురించి విలువైన సూచనలు ఇచ్చి సమాజంలో మంచి స్థానం సంపాదించాలని ప్రేరణనిచ్చారు. విద్యార్థులు తమ కళాశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ గురువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణ చంద్రరావు, డాక్టర్ కె.వనజ, పి.అనురాధ, డాక్టర్ ఏ.వెంకటేశ్వర్లు, డాక్టర్జి.మధు, అంజనీ దేవి, వెంకటరమణ, లక్ష్మీ నారాయణ, నవీన్, ఏఓ శివ జ్యోతి, ఆఫీసు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మా పాఠశాల అభివృద్ధి మా బాధ్యత దాతల సహాయంతో విరాళాలు స్వీకరించివైనం మైలారం ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పాఠశాల పరిరక్షణ కమిటీగా నిర్వహణ



కొత్తగూడెం ఆర్ సి (మెట్రో న్యూస్):సుమారు రెండున్నర లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను ఈనెల 22వ తారీకున బుధవారం రోజున ప్రారంభోత్సవం చేసుకోబోతున్నాము. ముఖ్యంగా విద్యార్థులు మైలారం పాఠశాలలో చదువుకునే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచాలని ఉద్దేశంతో విద్యార్థులకు రక్షణగా ఉండుటకు ప్రైమరీ స్కూల్ వద్ద అసంపూర్తిగా ఉన్న పాఠశాల ప్రహరీ గోడను పూర్తి చేసాము. ఏళ్ల తరబడి మైలారం పాఠశాలకు గేటు లేకపోవడంతో తరచుగా పశువులు స్కూల్ ఆవరణలోకి రావడం వలన అనేక విద్యార్థులకు గాయాలవుతున్నాయి అభివృద్ధి పనుల్లో భాగంగా మైలారం ప్రైమరీ మరియు హై స్కూల్ ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ప్రధాన గేటుని నిర్మిస్తున్నాము. ప్రభుత్వ పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహం తప్పనిసరి అని తెలిసి రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల 2008వ సంవత్సర 10వ తరగతి విద్యార్థులు నువ్వునావతి విజయ్ కుమార్ గారి స్నేహితుల సహాయ సహకారాలతో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేయబోతున్నాము. అలాగే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయుటకు వారిలోని భయాన్ని తొలగించి చదువుతోపాటు ఆటలలో పాటలలో డ్యాన్సులో రాణించుటకు మరియు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరుపుకొనుటకు అనుకూలంగా ఒక వేదికను నిర్మించాము. విద్యార్థులు పరీక్షల సమయంలో చదువుకొనుటకు వేలుగా పాఠశాల ఆవరణములో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశాము.

# మంగ్లీపై ఆరోపణల్ని ఖండిస్తున్నాం..

## ప్రధాన నిందితుల్ని విచారించి బాధితులకు న్యాయం చేయాలి బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు భూక్యా హరినాయక్




ఖమ్మం మెట్రో ఈవెనింగ్ ఏప్రిల్ 18:బంజారా బిడ్డ, ప్రముఖ సింగర్ మంగ్లీపై కొంతమంది కావాలనే ఆరోపణలు చేస్తున్నారని,వాటిని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్స్ అసోసియేషన్ నాయకులు, న్యాయవాది భూక్యా హరినాయక్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగ్లీపై ఘోరాతిఘోరమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తప్పు జరిగిందని తెలిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలి, సాక్ష్యాలను చూపాలి. కోర్టు శిక్షిస్తుంది. అలాగాకుండా వీడియా సమావేశం పెట్టి చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. మంగ్లీ భవిష్యత్‌ను దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రలో భాగమే ఇదంతా అని ఆరోపించారు. ప్రధాన నిందితుడిని విచారించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కంపెనీలో మంగ్లీ వాటా ఉందా, బోర్డు డైరెక్టర్గా ఉందా అనే విషయాలు తేలకుండా ఆమెపై ఎలా ఆరోపణలు చేస్తారని ప్రశ్నించారు. నిన్ను వదలనంటూ ఏకవచనంతో మాట్లాడడం సరికాదని, న్యాయవాద వృత్తికే సుబ్బారావు కళంకం తెస్తున్నాడని ఆరోపించారు. సాక్ష్యాలు ఉంటే పోలీసులకు అప్పగిస్తే వారే విచారణ జరుపుతారని అన్నారు. అలాగాకుండా బంజారా బిడ్డపై అవాస్తవమైన, అసత్యమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ధరావత్ వీరన్న మాట్లాడుతూ మంగ్లీ ప్రతిష్టను దిగజార్చేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని అన్నారు. తానే బాధితుల తరుపున ఉంటానని మంగ్లీ చెప్పిందనే విషయం గుర్తు చేసుకోవాలన్నారు. న్యాయవాది బాణోత్ మణిమాల మాట్లాడుతూ మంగ్లీపై ఆరోపణలు బంజారా జాతికి ఘోరమైన అవమానమన్నారు. బెట్టింగ్ యాప్స్‌లో ఉన్న వారిపై చర్యలు తీసుకోవడం చేతకాదని, ట్యాక్స్‌లకు కట్టకుండా తప్పించుకు తీరుగుతున్న వారిని ఏం చేయలేకపోతున్నారని, దేశంలో నెంబర్‌వన్ సింగర్‌గా ఎదుగుతున్న బంజారా బిడ్డపై మాత్రం అవాస్తవమైన ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. లంబాడీలపై ఎందుకు కక్ష్య కట్టారని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని సూచించారు. మంగ్లీపై లేనిపోని అరోపణలు చేస్తే బంజారా జాతి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ సమావేశంలో న్యాయవాదులు తేజావత్ నర్సింహ, ధరావత్ ప్రసాద్, నునావత్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మలబార్ గోల్డ్ & డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ ప్రారంభం



ఖమ్మం మెట్రో ఈవినింగ్ ఏప్రిల్ 18:ఖమ్మం మలబార్ గోల్డ్ & డైమండ్స్ షో రూమ్ లో ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ ను మేయర్ పునుకొల్లు నీరజ , కార్పొరేటర్ శ్రావణి సుధాకర్ , డాక్టర్ రాధిక , డాక్టర్ కూరపాటి ప్రీతి మరియు కస్టమర్ అంచుమల్ల స్వర్ణ , శ్రావ్య లు ప్రారంభించారు . ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ & డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం “మైన్“ ధ్రువీకరించిన వజ్రాభరణాలు , వివాహం మరియు పార్టీ సంబరాల కోసం, “ఎరా“ అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి, “ప్రెష్యా“ జాతిరత్నాభరణాల సముదాయం, “ఎత్నిక్స్“ హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు , “జోల్” అధునాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోచుకునే విధంగా ఉన్నాయన్నారు . “డివైన్“ భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం “స్టార్లెట్“ పిల్లల ఆభరణాలు సమకూర్చారు . ఈ ప్రదర్శన మలబార్ గోల్డ్ & డైమండ్స్ ఖమ్మంలో 17 ఏప్రిల్ నుండి 20 ఏప్రిల్ వరకు ఆర్టిస్ట్రీ ఎగ్జిబిషన్ షో ప్రదర్శించబడతాయన్నారు . మలబార్ గోల్డ్ & డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది . ఖచ్చితమైన తయారీ ధర , రాళ్ల బరువు , నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి , ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ , పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు , వజ్రాభరణాల మార్పిడి పై 100 శాతం విలువ , నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హుయిడ్ (ఎఖ×ణ) బంగారం , అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28 పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ , నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ , జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎం.విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాద్ , స్టోర్ మేనేజర్ కిషన్ రావు , అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు , విజయ్ , మార్కెటింగ్ ఇంచార్జి రుద్ర రామకృష్ణ పాల్గొన్నారు .

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

### ఇతర వర్గాలకు లేని మత పరిమితులు దళితులకు ఎందుకు సుప్రీంకోర్టు తీర్పు పై ఆందోళన




జూలూరుపాడు(మెట్రో న్యూస్)దళిత క్రైస్తవులపై అమల్లో ఉన్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు తక్షణమే రద్దు చేయాలని, లేదా వాటి పరిధి నుండి దళితులను మినహాయించాలని జూలూరుపాడు పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ వేపూరి నతానియల్ రాజ్ డిమాండ్ చేశారు, ఈ ఉత్తర్వులు దళితులకు మత స్వేచ్ఛపై రాజ్యాంగంలో ఆర్టికల్ 14 ,15, 25, లకు విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు, దళితులు తమ ఇష్టానుసారంగా మతాన్ని ఎంచుకునే హక్కు కలిగి ఉండాలని అన్నారు, ఇతర వర్గాలైన ఓసి, బీసీ ఎస్టీలకు లేని మత పరిమితులు ఎస్సీలకు ఎందుకు విధిస్తున్నారు కేంద్ర ప్రభుత్వం స్పష్టంత ఇవ్వాలి, బౌద్ధం సిక్కు మతంలో మారిన దళితులకు ఎస్సీ హోదా కొనసాగుతుండగా క్రైస్తవ్యం మతంలోకి మారిన దళితులకు నిరాకరించడం వివక్షకు నిదర్శనమని విమర్శించారు, 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు పూర్తిగా అసమానతలను ప్రతిబింబిస్తున్నాయని వాటిని ప్రస్తుతం రాష్ట్రపతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు, చారిత్రాత్మకంగా దళితుల విద్యా ఆరోగ్యం పురోగతిలో క్రైస్తవ మిషనరీలు కీలక పాత్ర పోషించారని, ఆ నేపథ్యంలో మారిపిడి అయినా దళితులను శిక్షించేలా విధానాలు ఉండకూడదని అన్నారు, ఏ మతంలో ఉండాలన్నది వారి వ్యక్తిగత నిర్ణయం అని దానిపై ఎవరు ఆంక్షలు విధించే హక్కు లేదని స్పష్టం చేశారు, జ్యోతిరావు పూలే అంబేద్కర్ స్ఫూర్తితో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఈ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జూలూరుపాడు మండల అధ్యక్షుడు దెబ్బేందుల సాయికుమార్ , మాజీ ఫెలోషిప్ అధ్యక్షులు కబీర్ దాస్, పాస్టర్ శ్రీకాంత్, పాస్టర్ ఇసాక్, పాస్టర్ తిమోతి, ఫాస్టర్ ఎలీషా, పాస్టర్ పౌలు పాల్గొన్నారు.

మెట్రో
జిల్లాలు మెదక్ సిద్దిపేట సంగారెడ్డి
8
# ఉమ్మడి మెదక్
హైదరాబాద్ ఆదివారం ఏప్రిల్ 19 2026

## ప్రతి ప్రయాణం సురక్షితం కావాలి

### --మెదక్ జిల్లా ఎస్పీ.డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్



మెట్రో న్యూస్ మెదక్ ప్రతినిధి . ప్రతి మనిషి ప్రయాణం సురక్షితంగా ఉండాలని రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు పేర్కొన్నారు రోడ్డు ప్రమాదాల నివారణకు మెదక్ జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన చైతన్య రథం జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించనుందని, ముఖ్యంగా జనసంచారం అధికంగా ఉండే జంక్షన్‌లు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటడం, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై ప్రజలకు వివరణ ఇవ్వనున్నారు. అదే సమయంలో సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్‌లో ప్రయాణం, ఓవర్‌లోడింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని పూర్తిగా కూదుపేసే ప్రమాదమని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ప్రాణరక్షణకు అత్యవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. అవగాహనతో పాటు నియమాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎఆర్ డియస్పి రంగా నాథ్, సీఐ లు మహేష్, జర్జ్, సందీప్ రెడ్డి, పాల్గొన్నారు

# 20న విద్యాపీఠంలో ఆద్యశిల మహోత్సవం

### -వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి



మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో:సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఈనెల 20వ తేదీన ఆద్యశిల స్థాపనోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. శనివారం ఆశ్రమంలో ఆశ్రమం ప్రచార కార్యదర్శి తోపాజి అనంత కిషన్ తో కలిసి విలేకరుల సమావేశం అయన మాట్లాడుతూ... అష్టోత్తర శతావర్తన హనుమాన్ చాలీసా పారాయణ పురస్సర ఆద్యశిల స్థాపనోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు భక్తులచే శిలలపై బీజాక్షరాలు రాయించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు నీలం మధు, ప్రశాంత్ కుమార్, సెంథిల్ పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలోనే అందుతుంది

### -- జిల్లా విద్యాధికారిని విజయ



మెట్రో న్యూస్ మెదక్ ప్రతినిధి . పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలలోనే లభిస్తుందని జిల్లా విద్యాధికారిణి విజయ అన్నారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఆమె సూచించారురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులకార్యక్రమంలో భాగంగా తేదీ శనివారం శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూచన్ పల్లిలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారుఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా విద్యాధికారిణి విజయ హాజరయ్యారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెదక్ జిల్లా విద్యాధికారిని విజయ మాట్లాడుతూబడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలనిప్రభుత్వ పాఠశాలలో ఇప్పుడు సకల వసతులు ఉన్నాయని , పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రభుత్వ బడిలో లభిస్తుందని, ఇది గ్రామీణ విద్యార్థులకు మంచి అవకాశం అని విద్య యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు తెలియజేశారుప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల తల్లిదండ్రులు, యువత గ్రామ పెద్దలు అందరూ సహకరించాలని గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే తమవిద్యార్థులను చదివించాలని ఆమె గ్రామస్తుల ఉద్దేశించి అన్నారు
మరియు ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో ఇప్పుడు అన్ని వసతులు ఉన్నాయని వచ్చే విద్యా సంవత్సరం నాటికి మండలంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనిప్రభుత్వము కల్పించిన ప్రతి సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు.

## ఆలయ నిర్మాణాలకు బిఆర్ఎస్ నాయకులు విరాళాలు..

### విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి 1,50,000 సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్

### పోచమ్మ ఆలయానికి కాటా సునీత రాజేశ్వర్ గౌడ్ 50 బ్యాగుల సిమెంట్..

మెట్రో న్యూస్ జిన్నారం: పురపాలక సంఘం పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ విఘ్నేశ్వర ఆలయ నిర్మాణానికి సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ.1,50,000 విరాళం అందజేశారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. దైవాలయ నిర్మాణం పుణ్యకార్యంగా భావించి భక్తి భావంతో ఈ విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. విఘ్నేశ్వర స్వామి ఆలయం నిర్మాణం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి,శాంతవర్మరెడ్డి, కృష్ణ గౌడ్, దాసరినరేందర్ రెడ్డి, కురుమ శేఖర్, వై.శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.
జిన్నారం పురపాలక కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి అమీన్పూర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సునీత రాజేశ్వర్ గౌడ్ 150 బ్యాగుల సిమెంట్ అందజేశారు. ఆలయ నిర్మాణాలకు ప్రతి ఒక్కరూ తోచిన సహకారం అందించాలన్నారు. వారికి జిన్నారం ఆలయ కమిటీ నాయకులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,ఏర్పుల లింగం,తోట నర్సింగ్ రావు, బ్రహ్మం దర్ గౌడ్, ఏర్పుల శేఖర్ వీరేష్, నిఖిల్ గౌడ్,ఏర్పుల భాస్కర్, కుమార్, దుర్గేష్,వెంకటేష్, అశోక్, ఎల్లయ్య, సత్యనారాయణ, పాల్గొని ప్రత్యేక కృతజ్ఞతలు తెలపారు.

# బీరయ్య యాదవ్ కుమారుడి మృతి పట్ల ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంతాపం





మెట్రో న్యూస్ సంగారెడ్డి బ్యూరో :తెలంగాణ ఉద్యమకారుడు బీరయ్య యాదవ్ పెద్ద కుమారుడు అరవింద్ యాదవ్ 17న మరణించారు. ఈ విషాద వార్త తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ బొబ్బిలిగామా గ్రామానికి వెళ్లి బీరయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అరవింద్ యాదవ్ మృతి పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రజల నిర్ణయమే ఫైనల్

### అమీన్పూర్ ఎస్టిపిని తరలిస్తాం లేదా రద్దు

### అవసరమైతే ముఖ్యమంత్రితో సైతం చర్చిస్తాము

### ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు పై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

మెట్రో న్యూస్ /అమీన్పూర్ జిహెచ్ఎంసి



ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అమీన్పూర్ లో ఏర్పాటు చేయదలచిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టిపి ) ను తరలించడం లేదా రద్దు చేయడం జరుగుతుందని ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని 993 సర్వే నంబర్లో ఎస్ టి పి ఏర్పాటు చేయనున్న స్థలంలో శనివారం ఆయా కాలనీల ప్రజలతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్పూర్ పరిధిలోని మురుగు నీటి జలాలను శుద్ధి చేయాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా తమకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని స్థానిక కాలనీల ప్రజల నుండి పెద్ద ఎత్తున అభ్యంతరాలు తలెత్తుతున్న నేపథ్యంలో మెజార్టీ ప్రజలు స్థానిక మాజీ ప్రజాప్రతినిధుల అభిప్రాయానికి అనుగుణంగా ఎస్టిపిని తరలించడం లేదా రద్దు చేసేందుకు ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అమీన్పూర్ లో ఎస్టీపీని ఏర్పాటు చేయడం జరగదని స్పష్టం చేశారు. అత్యంత అవసరమైతే ప్రత్యేక పైపులైను ఏర్పాటు చేసి నక్కవాగులోకి తరలించడం జరుగుతుందని తెలిపారు. పనులను వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు ప్లాంట్ ఏర్పాటుపై రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాజీ ఎంపీపీ దేవానందం మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ జలమండలి సిజిఎం పద్మజ జిఎం సుబ్బారాయుడు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత-మంత్రి దామోదర్.

### మంత్రి దామోదర్.

### 35కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి .




మెట్రో న్యూస్ జోగిపేట్. తెలంగాణ ప్రభుత్వం విద్యా వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. శనివారం నాడు చౌటకుర్ ,అందోల్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆందో లును ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దామని ఎటు చూసినా కాలేజీ లే కనిపిస్తున్నాయని శివంపేట నుండి అందోల్ వరకు ప్రస్తుతం కాలేజీ లే దర్శనమిస్తున్నాయని తెలిపారు. మీకు ఇంకా ఏం అవసరమైన ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇంత మంచి చక్కని అవకాశాన్ని ఇచ్చిన ప్రభుత్వానికి మీరు మీరు మంచిగా చదువుకుని పేరు తేవాలని తెలిపారు. ఈ కాలేజీలలో చదువుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఇందులో భాగంగానే చౌటుకూరు మండలం శివంపేట ,జోగిపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూ ల్యాండ్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ నిధులు 43 లక్షల తో రూపొందించిన మెకానికల్ వర్క్ షాప్ షెడ్డును ప్రారంభించారు, అలాగే పాలిటెక్నిక్ కాలేజీలో డిఎంఎఫ్టి ఆరు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఐమాస్ట్ ఎల్ఈడి స్ట్రీట్ లైట్లు ప్రారంభించారు. అనంతరం 26 లక్షలతో తోషిబా కంపెనీ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన కంప్యూటర్ ల్యాబ్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జోగిపేట కాలేజీకి రెండు కోట్ల 35లక్షల 75000 సిఎస్ఆర్ విధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనంతరం ఆందో లులో కోటి 80 లక్షలతో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఆధ్వర్యంలో 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించారు. అనంతరం, ఐదు కోట్ల తో రూపొందించే అందోల్ పెద్దచెరువు పర్యాటక కేంద్ర నికి ట్యాంక్ బండ్ రెస్టారెంట్ కుశంకుస్థాపన, 20 కోట్లతో రూపొందించేఅందోల్ ఎంపీడీవో కార్యాలయంలో సమీకృత భవనాలకు శంకుస్థాపన, సర్వాంగ సుందరంగా తయారైన జోగిపేట డిజిటల్ లైబ్రరీ నీ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అదనపు కలెక్టర్ పాండు, న్యూ ల్యాండ్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ డివి రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ అంజయ్య,సర్పంచ్ సంధ్యారాణి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, సురేందర్ గౌడ్, కౌన్సిలర్లు మద్రి అరుణకుమారి, నాని, పట్లోళ్ల ప్రవీణ్, అరుణ్ కుమార్, రాజశేఖర్, మార్కు ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, డి ఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

మెట్రో న్యూస్ రాయికోడ్:తెలంగాణ మోడల్ పాఠశాలల ప్రవేశ పరీక్ష 19 ఏప్రిల్ ఆదివారం నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సి.సురేందర్ తెలిపారు. తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష జరుగుతుందని అన్నారు. 6వ తరగతికి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష ఉంటుందనన్నారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను తెలంగాణ యంఎస్.సిజిజి.జీఓవి.ఇన్ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించిన విద్యార్థులందరూ రాయికోడ్ లోని తెలంగాణ మోడల్ పాఠశాలలో హాల్ టికెట్ చూపించి ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని తెలిపారు.
పరీక్షలోని 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయని వాటికి సమాధానాలను ఓయంఆర్ షీట్లపై గుర్తించాలన్నారు. అభ్యర్థులు ఎగ్జామ్ ప్యాడ్,హాల్ టికెట్,బాల్ పెన్నులు,నీటి సీసా మినహా మరే ఇతర సామాగ్రిని పరీక్షా హాలులోకి అనుమతించబడదని తెలిపారు.

# నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలే ప్రసక్తి లేదు

### రేవంత్, రాహుల్ మహిళా ద్రోహులు

### బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి



(మెట్రో న్యూస్) రామచంద్రపురం:నారీ శక్తికి ద్రోహం చేసిన కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తి లేదని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. పార్లమెంటులో మహిళ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఇండి కూటమి ఓటు వేయడాని నిరసిస్తూ శనివారం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని మెయిన్ రోడ్డు మీద బీజేపీ నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోదీ 33% రిజర్వేషన్లతో 'మహిళా నేతృత్వంలో అభివృద్ధి'కి బాటలు వేస్తుంటే,కాంగ్రెస్ మరియు 'ఇండి' కూటమి కుట్రపూరితంగా దానిని అడ్డుకుని తమ మహిళా వ్యతిరేకతను బట్టబయలు చేసుకున్నాయన్నారు. ' మహిళలకు మేలు చేసేలా తెచ్చిన మూడు బిల్లులు నెగ్గకపోవడం... దేశ ప్రజాస్వామ్యానికి ఏప్రిల్ 17 చీకటి రోజు. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముమ్మాటికీ మహిళా ద్రోహులు. మహిళా రిజర్వేషన్ల పై కాంగ్రెస్ కూటమి కాలకూట విషం కక్కింది. మహిళలందరినీ ఓడించినందుకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కూటమి సంబురాలు చేసుకుంది. త్వరలోనే మహిళలంతా కలిసి కాంగ్రెస్ కూటమిని ఓడించే రోజులు రాబోతున్నాయి. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మహిళలంటే కేవలం ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలు మాత్రమే కావచ్చు. డీలిమిటేషన్ సాకుతో, ఎక్కడ మహిళలు చట్టసభల్లోకి అడుగుపెట్టి బిజెపికి క్రెడిట్ ఇస్తారో అన్న అక్కసుతో ఈ బిల్లును నిలిపివేయడం యావత్ మహిళా లోకానికి, వారి హక్కులకు జరిగిన ఘోర అవమానం మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి మైలేజీ రావొద్దని రాత్రికి రాత్రి కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కుట్ర చేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, అమీన్ పూర్ బీజేపీ మండలాధ్యక్షులు ఈర్ల రాజు, భారతి నగర్ డివిజన్ అధ్యక్షురాలు రజిని, ఆర్సీ పురం డివిజన్ ప్రధాన కార్యదర్శి పద్మవతి, బీజేపీ ఐటి సెల్ నాయకురాలు మాధురి, బీజేపీ సీనియర్ నాయకులు మల్లేశం, అనూష, గీత,బసమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన డిఆర్ డిఎ



మెట్రో న్యూస్ బెజ్జంకి: మండల పరిధిలోని గుండారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిద్దిపేట జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి జయదేవ్ ఆర్య తనిఖీ చేశారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్ ,సర్పంచ్, తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని రకాల సేవలు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రగతి నివేదిక ప్రతి వారం అందించాలి
- మాతృ మరణాలు జరగకుండా జాగ్రత్త వహించాలి
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**వికారాబాద్, మెట్రో న్యూస్ :**వికారాబాద్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై వైద్యాధికారులతోశనివారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మాతా శిశు సంరక్షణ, గర్భవతులకు అన్ని రకాల సేవలను అందిస్తూ వాటి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని, మాతృ మరణాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. జిల్లా పరిధిలో అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహణ 62 శాతం మాత్రమే ఉందని దీనిని 100 శాతం సాధించే విధంగా వైద్యులు కృషి చేయాలని సూచించారు. టి.బి వ్యాధిగ్రస్తుల స్క్రీనింగ్ పరీక్షలు, నిర్ధారణ అయిన వారందరికీ చికిత్స అందిస్తూ వారి వివరాలు ఎప్పటికప్పుడు నిశ్చయ్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిధిలో 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అమ్మాయిలకు సర్వైకల్ క్యాన్సర్ రాకుండా నిరోధించడం కోసం ప్రత్యేక డ్రైవ్ ద్వారా హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ నిర్దేశిత లక్ష్యం మేరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం జరగకపోవడం వలన జిల్లా విద్యాశాఖ అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ రీజినల్ కోఆర్డినేటర్లతో సమన్వయం చేసుకొని వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శిశు మరణాల నియంత్రణకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సంకల్ప్ కార్యక్రమ అమలుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఆసుపత్రుల సూపరిండెంట్లు, డిసి హెచ్ఎస్ సమన్వయ సమావేశం నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఇకనుండి జిల్లా పరిధిలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రతి వారం ప్రగతి నివేదికలు తీసుకొని సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

## 20న దరువు జాతరను విజయవంతం చేయండి

**- ఎమ్మెల్సీ విజయశాంతి,మల్లు రవి**



**కుత్బుల్లాపూర్, ఎప్రిల్ 18,మెట్రో న్యూస్ ప్రతినిధి :** దరువు తెలంగాణ సాంస్కృతిక చైతన్య వేదిక ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈనెల 20 తారీఖున రవీంద్రబారతి లో జరిగే దరువు జాతరను వేలాదిగా కళాకారులు తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా తెలంగాణ ఉద్యమకారురాలు ఎమ్మెల్సీ విజయశాంతి, మల్లు రవి పిలుపునిచ్చారు. తన నివాసం లో దరువు కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దరువు వ్యవస్థాపకులు దరువు ఎల్లన్న దరువు రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమల్, సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ కొండపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి కనబరచాలి : నర్సింగ్ యాదవ్



**మెట్రో న్యూస్, కూకట్పల్లి :** మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కంటెస్టెడ్ కార్పొరేటర్ డి.నర్సింగ్ యాదవ్ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్టలో విల్సన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 9కే స్పోర్ట్స్ క్లబ్ ను నర్సింగ్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత చదువుతోపాటు క్రీడలపై ఆసక్తిని కనబరచాలని సూచించారు. క్రీడాకారుల అవసరాలకు తగ్గట్టుగా స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా నర్సింగ్ యాదవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో మొక్కలు పంపిణీ



**మెట్రో న్యూస్, కూకట్పల్లి :** లయన్స్ క్లబ్ కూకట్పల్లి ఆధ్వర్యంలో బాలాజీనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో పర్యావరణ హిత వారం సందర్భంగా కాలనీవాసులతో హరిత ప్రతిజ్ఞ చేయించి వారికి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. తదుపరి కాలనీవాసులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి లయన్స్ క్లబ్ సెక్రటరీ వెంకటరెడ్డి, ట్రెజరర్ శ్రీనివాసరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

## ముజాహిద్ పూర్ చెరువులో గల్లంతైన యువకుడు మృతి దేహం లభ్యం



**పరిగి( మెట్రో న్యూస్)** కుల్కచర్ల మండల పరి ధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోని అక్కమ్మ చెరువులో శుక్రవారం సాయంత్రం ఈతకు వెళ్లిన యువకుడు గల్లంతయ్యాడు ఈ క్రమంలో శుక్రవారం నుండి శని వారం వరకు గాలింపు చర్యలు కొనసాగాయి ఈ తరుణం శనివారం ఉదయం స్థానిక పోలీస్ అధికారులు అగ్నిమాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా గల్లంతైన రామస్వామి మృతదేహం చెరువులో లభ్యమైంది బాధితుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.

## తూముకుంట జడ్పీహెచ్ఎస్ స్కూల్ తనిఖీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మెట్రో న్యూస్ ):** షామీర్పేట్ మండలంలోని తూముకుంట జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూల్లో ప్రైమరీ , హై స్కూల్ ఉన్నందున ప్రాధాన్యత క్రమంలో విద్యార్థులకు కనీస సదుపాయాలు అందించాలని అన్నారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు కావాలని ప్రిన్సిపల్ అడగగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తరగతి గదులను కంప్యూటర్ ల్యాబ్‌ను కలెక్టర్ పరిశీలించారు. నీటి ఎద్దడి చాలా ఉందని మున్సిపల్ వాటర్ సరిపోవడం లేదని బోర్ వేయించాలని ప్రిన్సిపల్ కోరగా సంబంధిత అధికారులకు తెలియజేసి బోర్ వేయించాలని ఆదేశించారు. అత్యవసరమైన మరమ్మత్తులు ముందుగా చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయ్ కుమారి, షామీర్పేట్ తాహసిల్దార్ సుచరిత , స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమవుతున్న గిరి కొత్తపల్లి తుమ్మలకుంట చెరువు



**మాడ్గుల ఏప్రిల్ 18 (మెట్రో న్యూస్):** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని గిరి కొత్తపల్లి గ్రామంలో ఉన్న తుమ్మలకుంట చెరువును కాపాడాలని కొంతమంది గ్రామస్తులు గత కొన్ని ఏండ్లుగా సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యమని వారు ఆవేదన చెందారు.అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చెరువుకు సంబంధించిన పొలం నాదేనంటూ దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుండడంతో గ్రామస్తులు కొంతమంది మేల్కొని అడ్డుపడినట్లు వారు తెలిపారు.తన పేరు మీద ఉన్న చెరువు భూమిని అమ్మడానికి ఓ వ్యక్తి సకల ప్రయత్నాలు చేస్తున్నట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.చెరువు అక్రమానకు గురైన విషయంపై ఇటీవల ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి, మాడ్గుల తాహసిల్దార్ వినయ్ సాగర్, ఇరిగేషన్ డిఈఈ సమ్మయ్య,ఏఈ మహేష్ అక్రమానకు గురైన చెరువును పరిశీలించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి నివేదిక పంపినట్టు సమాచారం.అక్రమానకు గురైన 60 ఎకరాల తుమ్మలకుంట చెరువు భూమిని సంబంధిత అధికారులు కాపాడుతారా కబ్జాదారులకు వదిలి పెడతారా కలెక్టర్ నివేదిక వచ్చేంతవరకు మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం : మందడి



**మెట్రో న్యూస్, కేపీహెచ్‌బీ కాలనీ :** కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు శనివారం 6వ ఫేస్‌లోని అబ్దుల్ కలాం పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఓనర్ పైలా గణేష్ పార్కులో ఉన్న ఓపెన్ జిమ్ మెయింటెనెన్స్ కొరకు లక్ష రూపాయల చెక్కును మందడి శ్రీనివాసరావు చేతుల మీదుగా అసోసియేషన్ సభ్యులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, గత పది ఏళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్ ను ఎంతో సుందరంగా తీర్చిదిద్దుకున్నామని, నాడు నిర్మించుకున్న పార్కులు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ అభివృద్ధి ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించుకున్న పార్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అందుకు ముందుకు వచ్చిన గణేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


## ఉప్పరిగూడ గేటు వద్ద బస్సులు ఆపాలి



**మెట్రోన్యూస్,ఇబ్రహీంపట్నం:**మండల కేంద్రంలోని ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ సుజాతకు ఉప్పరిగూడ గ్రామ ఉపసర్పంచ్ కావ్య వెంకటరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి తమ గ్రామ గేటు వద్ద బస్సులు నిలుపాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉప్పరిగూడ గ్రామ ఉపసర్పంచ్ మాట్లాడుతూ....గ్రామ ప్రజలు ప్రతిరోజు బస్సులు ఉప్పరగూడ గేటు దగ్గర ఆపకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దగ్గరలో ఉన్న శరీరకు వెళ్లాలంటే సుమారు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లాలని, గతంలో క్రమం తప్పకుండా గెట్టిపేట బస్సులు ఆగేవని ఇప్పుడు ఆపడం లేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే బస్సులు ఆపరేటర్లు చూడాలని డిపో మేనేజర్ ను కోరారు. తక్షణమే స్పందించిన డిపో మేనేజర్ సుజాత ఉప్పరిగూడ గేటు బస్టాప్ వద్ద తప్పక బస్సులు నిలిచేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, గ్రామ పెద్దలు ఎన్ను వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు ఏను లావణ్య శేఖర్ రెడ్డి,నర్కుడి మహేందర్, మడుపు పద్మ మునేదర్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ మాజీ వార్డు సభ్యులు జక్కుల శివ కుమార్ యాదవ్,బీజేపీ బూత్ అధ్యక్షులు యంపాలా ప్రభాకర్ రెడ్డి,నల్లోల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న పోరాటంతోనే కులగణన నివేదిక విడుదల

- సైనిక్ పురి చౌరస్తాలో ఎమ్మెల్సీ చిత్రపటానికి పాలాభిషేకం..
- టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు పనగట్ల చక్రపాణి గౌడ్



**కాప్రా, ఏప్రిల్ 18 (మెట్రో న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే నివేదిక విడుదల కావడం వెనుక తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నిరంతర పోరాటమే కారణమని ఆ పార్టీ మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు పనగట్ల చక్రపాణి గౌడ్ అన్నారు. శనివారం సైనిక్ పురి చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తీన్మార్ మల్లన్న చిత్రపటానికి టీఆర్పీ శ్రేణులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గతంలో కులగణన చేసినప్పటికీ, ఆ లెక్కలను బయటపెట్టకుండా కాలయాపన చేయడం పట్ల మండిపడ్డారు. తీన్మార్ మల్లన్న శాసన మండలి వేదికగా, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీస్తూ నిరంతరం ఒత్తిడి తెచ్చారని గుర్తుచేశారు. మల్లన్న పోరాట ఫలితంగానే నేడు ప్రభుత్వం దిగివచ్చి కులగణన నివేదికను పబ్లిక్ డొమైన్‌లో పెట్టిందని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా మల్లన్న నాయకత్వంలో ముందుకు సాగుతామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ జిల్లా యూత్ ప్రెసిడెంట్ సింగం అరుణ్ పటేల్, మహిళా విభాగం అధ్యక్షురాలు నీరుడు షాలిని, జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి ప్రవీణ్, అప్పల అభిరామ్, కార్మిక విభాగం ఉపాధ్యక్షులు రచ్చులమల్ల లక్ష్మణ్, అనిల్, యూత్ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, కార్యదర్శులు నర్సింగ్, బాబు, అధికార ప్రతినిధి మచ్చ పాండు, మహిళా నాయకురాళ్లు నస్రీన్ సుల్తానా, సౌభాగ్య, వనజ, సోషల్ మీడియా కన్వీనర్ మురళి, డివిజన్ అధ్యక్షులు కాసుల నందం, నీల రమేష్ మరియు ఇతరనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం

**- బిజెపి అధ్యక్షురాలు**

**నీరటి అనుసూయ శ్యామ్ సుందర్**



**పరిగి (మెట్రో న్యూస్)** దేశ చరిత్రలో మహిళా సాధికారత కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభ లో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట అని దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో,కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ అడ్డు తగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమే. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసిందని,బయట మహిళా హక్కుల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెబుతుందని పరిగి మండల బిజెపి అధ్యక్షురాలు నీరటి అనుసూయ శ్యామ్ సుందర్ మండిపడ్డారు.

# మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహమే చంద్రబాబు








తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఎన్డీఏ భాగస్వామ్య పలు నిరసన ర్యాలీ చేపట్టాయి. ఈ ర్యాలీలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్రోహమంటూ నేతలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో కూటమి నేతలు మాధవ్, కందుల దుర్గేశ్, సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.

రిజర్వేషన్లు వస్తాయని మహిళలు ఆశపడ్డారు. పార్లమెంట్లో కాంగ్రెస్, మిత్ర పలు మహిళా బిల్లును అడ్డుకున్నాయి. మహిళలకు ద్రోహం చేయడం జాతి విద్రోహం. మహిళలను గౌరవించి.. అన్ని రంగాల్లో ఆదరించడం మన సంస్కృతి. సంస్కృతి, సంప్రదాయాలకు భిన్నంగా ద్రోహం చేశారు. ఇది ప్రారంభం మాత్రమే. మహిళా లోకమంతా ఏకమైంది

చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని విపలు ఆరోపించాయి. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్రం స్పష్టత ఇచ్చింది. మహిళల రిజర్వేషన్ల కోసం మూడు దశాబ్దాలుగా పోరాడుతున్నాం. పోరాడి సాధించుకునే సమయంలో అడ్డుకోవడం క్షమించరాని నేరం. విపక్ష పార్టీలు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతాయిః అని చంద్రబాబు ధ్వజమెత్తారు.





**సాగునీటి వనరుల మరమ్మతులకు రూ.25 కోట్లు**
**సాగర్ కాలువలకు రూ.12 కోట్లు**
**ఇతర వనరులకు రూ.13 కోట్లు**
**వారంలో మంజూరు కానున్న పనులు**

వేసవిలో పూర్తికి చర్యలు

జిల్లా రైతులకు శుభవార్త. సాగర్ ఆయకట్టులోని కాలువలు, ఇతర నీటి వనరులను వచ్చే వ్యవసాయ సీజన్‌కు సిద్ధం చేసేందుకు భారీగా నిధులు విడుదల కానున్నాయి. వివిధ సాగునీటి వనరులకు నీరు వచ్చే, పొలాలకు వెళ్లే కాలువల మరమ్మతు పనులు త్వరలో చేపట్టేలా సంబంధిత శాఖ చర్యలు చేపట్టింది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ (ఓఅండ్ఎం) కింద నిధుల మంజూరుకు సంకల్పించింది. అందుకు అవసరమైన పనుల ప్రతిపాదనలను జిల్లాల నుంచి ఉన్నతాధికారులు ఇప్పటికే తీసుకున్నారు. వాటిని వారంరోజుల్లో మంజూరు చేసి ఈ వేసవిలో పూర్తిచేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఒంగోలులోని జలవనరుల శాఖ సర్కిల్ పరిధిలో ఇందుకోసం రూ.25కోట్లు మంజూరు కానున్నట్లు సమాచారం.

# మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన పార్టీలపై జగన్ విమర్శలు






మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో వ్యతిరేకించిన పార్టీలు తాము ఏం సాధించాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని జగన్ సూచించారు. ఈ బిల్లు ఆమోదం పొందకపోవడం వల్ల మహిళలకు, దక్షిణాది రాష్ట్రాలకు ఏకకాలంలో అన్యాయం జరిగిందని, రాజకీయ పార్టీలు ఈ అన్యాయంపై ఎందుకు మౌనంగా ఉంటున్నాయో అర్థం కావడం లేదని జగన్ ట్వీట్ చేశారు.




# 'మహిళా రిజర్వేషన్ బిల్లుపై అబద్ధాలు చెప్పకండి'

మహిళా రిజర్వేషన్ బిల్లు చుట్టూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, నటుడు ప్రకాశ్ రాజ్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. గతంలో ప్రతిపలు కావాలనే ఈ బిల్లును అడ్డుకున్నాయని పవన్ చేసిన ట్వీట్‌పై ప్రకాశ్ రాజ్ ఘాటుగా స్పందించారు. ప్రధాని మోదీని ప్రసన్నం చేసుకోవడం కోసం ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం ఆపాలని ఆయన హితవు పలికారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటికే 2023లో ఆమోదం పొందిందని, దానిని అమలు చేసే అధికారం ప్రభుత్వం చేతిలోనే ఉందని గుర్తు చేశారు. అయితే ఈ బిల్లును డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన)తో ముడిపెట్టడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ప్రకాశ్ రాజ్ ఆరోపించారు.

# హజ్ యాత్రకు సన్నాహాలు పూర్తి

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ శనివారం ఉదయం 9గంటలకు 160మంది యాత్రీకుల ప్రయాణాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. పవిత్ర హజ్యాత్రకు మన రాష్ట్రం నుండి ఈఏడాది 2005మంది హజ్యాత్రకు వెళుతున్నట్లు మంత్రి వివరించారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి రెండురోజుల్లో మొత్తం 335మంది సౌదీ వెళుతున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చే యాత్రీకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించామన్నారు.


హజ్‌యాత్ర ఏర్పాటు పరిశీలిసున్న మంత్రి ఫరూఖ్



విమానాశ్రయం నిబంధనలకు అనుగుణంగా లగేజాప్యాకింగ్ చేసుకునేందుకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించామని, గుర్తింపుకార్డుల కోసం ప్రత్యేక కౌంటర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈఏడాది 50శాతం మహిళలు హజాయాత్రకు వెళుతున్నారని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సదుపా యాలు కల్పించామన్నారు. యాత్రీకులకు ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసామని, పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఫరూఖ్ వివరించారు. బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం జిల్లాఎస్పీ విద్యాసాగరానాయుడు పర్యవేక్షించారు.

# పేదలకు నాణ్యమైన భోజనమే
## అన్న క్యాంటీన్ల లక్ష్యం
## హోంమంత్రి అనిత



స్థానికులతో కలిసి అనిత భోజనం చేశారు. భోజనాలు ఏలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. పాయకరావుపేట పట్టణంలో అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి అడ్డరోడ్డు సమీపంలో మరో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని మాటిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం, పాయకరావుపేటలో సరయ్య చెరువు వద్ద స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. జలం-జీవం నినాదంతో చెత్త తొలగించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. సరయ్య చెరువును అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు. సరయ్య చెరువును శుభ్రం చేసి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశించారు.

# ఇద్దరు బిడ్డలను చంపి తల్లి ఆత్మహత్య



స్థానికులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, కవిత గత కొంతకాలంగా తీవ్ర మానసిక ఒత్తిడితో బాధపడుతోంది. 2015లో శ్యామ్ అనే వ్యక్తితో ఆమెకు వివాహం కాగా, భర్త లారీలు మరియు సిమెంట్ బ్రిక్స్ వ్యాపారంతో స్థిరపడ్డారు. కవిత గతంలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ప్రయత్నించి విఫలమైంది. అప్పటి నుండి ఆమె ఇంటి వద్దే ఉంటున్నప్పటికీ, 2020 నుండి మానసిక సమస్యలు మొదలయ్యాయి. ఆమె ఎవరితోనూ మాట్లాడకుండా ఒంటరిగా ఉండేదని, తరచూ తాను చనిపోతానని చెబుతుండేదని సమాచారం.

తాను చనిపోతే తన పిల్లలను ఎవరూ సరిగ్గా చూసుకోరనే ఆందోళన ఆమెను ఈ దారుణానికి పురికొల్పినట్లు తెలుస్తోంది. నిద్రిస్తున్న పిల్లల మెడకు చున్నీ బిగించి వారిని హతమార్చిన కవిత, ఆపై తాను కూడా ఉరి వేసుకుని ప్రాణాలు విడిచింది. సాయంత్రం వ్యాపారం ముగించుకుని ఇంటికి వచ్చిన భర్త శ్యామ్, విగతజీవులుగా పడి ఉన్న భార్యాపిల్లలను చూసి కన్నీరుమున్నీరయ్యారు. ఒక నిండు కుటుంబం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడం ఊరి జనాన్ని కలచివేసింది.




మహిళా సాధికారతలో ఏపీ ముందంజలో ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే కాంగ్రెస్ అడ్డుపడిందని పేర్కొన్నారు. ఈ పోరాటానికి దేశవ్యాప్త నిరసన నిడదవోలు నుంచి మొదలైందని తెలిపారు. నిడదవోలు పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని చెప్పుకొచ్చారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో తీసుకువచ్చారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ బిల్లు అమల్లోకి రావాలంటే, 2026లో జనగణన జరగాల్సి ఉందని తెలిపారు. అలాంటి బిల్లుకు ఇండియా కూటమి నేతలు ఎందుకు మద్దతు ఇవ్వలేదని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్విభజన బిల్లుతో నష్టం జరుగుతోందని ఇండియా కూటమి నేతలు అంటున్నారని.. ఈ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే తనకు బాధ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, సమాన ఆస్తి హక్కును దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు కల్పించారని ఉద్ఘాటించారు. ఏపీ డ్వాక్రా మహిళలు దేశ వ్యాప్తంగా నెంబర్ వన్‌గా పనిచేస్తున్నారని ప్రశంసించారు. వరకట్న సమస్య పోయిందని చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలే భర్త కంటే ఎక్కువ సంపాదిస్తున్నారంటే, అది ఆడబిడ్డల శక్తి అని తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపలు అనుకుని ఉంటే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో పాసయ్యేదని.. కానీ ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఈ నాటిది కాదని చెప్పుకొచ్చారు.

మహిళలకు ఎప్పుడు న్యాయం చేయని పార్టీ, ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ అని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. మహిళలకు రిజర్వేషన్లు వచ్చేవరకు పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. ఆడబిడ్డలను చట్టసభల్లో చూడాలనేదే తన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు మనుగడ సాగించలేకుండా చేయాలని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మన ఇల్లు - మన వీధి - మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నారు. ఈ శనివారం 'జలధార జలహారతి' అనే థీమ్‌తో ముందుకు వచ్చానని.. వంద రోజులు కార్యాచరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాతం చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలు తెస్తున్నామని.. టెండర్లు పిలిచామన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ప్రతీనెల పేదల సేవలో 60 లక్షల మందికి, ఏడాదికి రూ.33వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామని వివరించారు.

# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వివాహం.. సీఎం చంద్రబాబుకు ఇన్విటేషన్

పెళ్లి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో, బెల్లంకొండ కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. సాయి శ్రీనివాస్‌తో పాటు ఆయన తండ్రి బెల్లంకొండ సురేష్, తల్లి ఇతర కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి పెళ్లి పత్రికను అందించి, వివాహానికి రావాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రబాబు నవవధువు వరులకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ ని కూడా కలిసి ఆహ్వానించినట్లు సమాచారం.

వివాహ వేడుక ఏప్రిల్ 29న పవిత్ర క్షేత్రం తిరుమలలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఘనంగా జరగనుంది. అనంతరం మే 1న హైదరాబాద్లో గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఈ రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ రిసార్ట్‌లో సాయి శ్రీనివాస్ - కావ్యల నిశ్చితార్థ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకకు కుటుంబ సభ్యులు, స్నేహితులు మాత్రమే హాజరై ఆనందంగా జరుపుకున్నారు. ఇప్పుడు పెళ్లి ఏర్పాట్లు చివరి దశకు చేరుకున్నాయి.



# మెట్రో స్పోర్ట్స్

## నాయర్‌కు బిగ్ షాక్.. కేకేఆర్‌లోకి ఆ స్టార్ కోచ్ రీఎంట్రీ!

ఐపీఎల్ 2026 సీజన్లో కేకేఆర్ వరుస పరాజయాలతో కుంగిపోతున్న నేపథ్యంలో ఆ జట్టు కోచింగ్ స్టాఫ్‌లో మార్పులపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఇంగ్లాండ్ మాజీ దిగ్గజం కెవిన్ పీటర్సన్ చేసిన ఓ తాజా సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. వచ్చే ఐపీఎల్ సీజన్ నాటికి ప్రస్తుత ఇంగ్లాండ్ హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ మళ్లీ కేకేఆర్ గూటికి చేరుతారని కెవిన్ పీటర్సన్ జోస్యం చెప్పారు. వచ్చే సీజన్‌లో మెకల్లమ్ కేకేఆర్ కోచ్‌గా వస్తారు.. కావాలంటే ఈ పోస్ట్‌ను బుక్‌మార్క్ చేసుకోండి అంటూ కెవిన్ పీటర్సన్ సవాల్ విసిరారు.

అభిషేక్ నాయర్‌పై విమర్శల జడివాన అక్టోబర్ 2025లో చంద్రకాంత్ పండిట్ స్థానంలో అభిషేక్ నాయర్‌ను కేకేఆర్ హెడ్ కోచ్‌గా నియమించారు. 2018 నుంచి జట్టుతో మెంటార్‌గా అనుబంధం ఉన్న అభిషేక్ నాయర్.. పూర్తిస్థాయి కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన ఈ సీజన్‌లో జట్టు దారుణంగా విఫలమైంది. ఇప్పటివరకు ఆడిన 6 మ్యాచ్‌ల్లో 5 ఓటములు చవిచూసిన కేకేఆర్.. కేవలం ఒక్క పాయింట్‌తో టేబుల్ అడుగున నిలిచింది. దీంతో అభిషేక్ నాయర్ వ్యూహాలపై, కోచింగ్ శైలిపై అభిమానుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ధోనీ వచ్చేశాడు.. క్లారిటీ ఇచ్చిన సీఎస్కే!ధోనీ వచ్చేశాడు.. క్లారిటీ ఇచ్చిన సీఎస్కే!

మెకల్లమ్ తిరిగి రావడం సాధ్యమేనా? బ్రెండన్ మెకల్లమ్ 2020 నుంచి 2022 వరకు కేకేఆర్ కోచ్‌గా పనిచేశారు. బ్రెండన్ మెకల్లమ్ హయాంలోనే 2021లో కోల్‌కతా ఫైనల్



వరకు దూసుకెళ్లింది. ఆయన ప్రవేశపెట్టిన బాజ్‌బాల్ జట్టుకు కొత్త ఊపిరి పోసింది. అయితే ప్రస్తుతం మెకల్లమ్ ఇంగ్లాండ్ జట్టుతో 2027 వరకు ఒప్పందంలో ఉన్నారు. ఒకవేళ పీటర్సన్ చెప్పినట్టు ఆయన ఐపీఎల్‌లోకి రావాలంటే, ఇంగ్లాండ్ కోచ్ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది లేదా రెండు బాధ్యతలను నిర్వహించేలా ఈసీబీ నుంచి అనుమతి పొందాల్సి ఉంటుంది.

కేకేఆర్ పరిస్థితి ఇలా.. ఈ సీజన్లో కేకేఆర్ ప్రయాణం అత్యంత నిరాశజనకంగా సాగుతోంది. ముంబై, హైదరాబాద్, లక్నో, చెన్నై, తాజాగా గుజరాత్ జట్ల చేతిలో చిత్తుగా ఓడిపోయింది. నెట్ రన్ రేట్ కూడా -1.149కి పడిపోవడంతో ప్లే-ఆఫ్ ఆశలు దాదాపు గల్లంతయ్యాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జట్టు యాజమాన్యం ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటుందో చూడాలి. ఒకవేళ మెకల్లమ్ తిరిగి వస్తే.. అది కేకేఆర్ అభిమానులకు అతిపెద్ద ఊరటనిచ్చే విషయమే అవుతుంది.

## ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. జట్టులోకి స్టార్ బౌలర్ ఎంట్రీ!




సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్లో మొదట జాక్ ఎడ్వర్డ్స్ స్థానంలో డేవిడ్ పిన్‌ను తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆడిన రెండు మ్యాచ్‌ల్లో రెండు వికెట్లు పడగొట్టిన డేవిడ్ పిన్.. దురదృష్టవశాత్తు చీలమండ గాయానికి గురయ్యాడు. దీంతో డేవిడ్ పిన్ ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. డేవిడ్ పిన్ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఎంతో అనుభవం ఉన్న గెరాల్డ్ కోయెట్జీని ఎంపిక చేసినట్లు ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది.

గెరాల్డ్ కోయెట్జీ అనుభవం, రికార్డులు గెరాల్డ్ కోయెట్జీకి ఐపీఎల్‌లో ఆడిన మంచి అనుభవం ఉంది. గతంలో గెరాల్డ్ కోయెట్జీ ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో ఇప్పటివరకు 14 మ్యాచ్‌లు ఆడిన గెరాల్డ్ కోయెట్జీ 15 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ స్థాయిలో దక్షిణాఫ్రికా తరఫున ఆడి మొత్తం 67 వికెట్లు సాధించాడు. గంటకు 145 కిలోమీటర్లకు పైగా వేగంతో బౌలింగ్ చేయగల సత్తా ఉన్న గెరాల్డ్ కోయెట్జీ రాకతో సన్‌రైజర్స్ పేస్ అటాక్ మరింత బలోపేతం కానుంది.

## వరల్డ్ టైటిల్ రేసులో భారత యువ కెరటం!



చెస్ ప్రపంచంలో భారత యువ కెరటం వైశాలి రమేష్ బాబు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఉత్కంఠభరితంగా సాగిన మహిళల కాండిడేట్స్ టోర్నమెంట్ 2026లో విజేతగా నిలిచి ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం జూ వెన్‌జున్‌తో తలపడే అవకాశాన్ని దక్కించుకుంది. ఆఖరి రౌండ్లో రష్యా క్రీడాకారిణి కటెరినా లగ్నోపై అద్భుత విజయం సాధించిన వైశాలి రమేష్ బాబు.. మొత్తం 14 రౌండ్లలో 8.5 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీంతో ప్లే-ఆఫ్స్ అవసరం లేకుండానే ఆమెను విజేతగా ప్రకటించారు.

టోర్నీ ఆరంభంలో తక్కువ రేటింగ్ కలిగిన క్రీడాకారిణిగా బరిలోకి దిగిన వైశాలి, అసాధారణ ప్రతిభను కనబరిచింది. చివరి రౌండ్ మొదలయ్యే సమయానికి ఆరుగురు క్రీడాకారిణులు రేసులో ఉండటంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే వైశాలి తన ప్రత్యర్థి లగ్నోను తెలివిగా ఓడించి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయంతో ఆమె తన రేటింగ్‌ను 26 పాయింట్ల వరకు పెంచుకోవడమే కాకుండా, తన కెరీర్‌లో అత్యుత్తమ మైలురాయిని చేరుకుంది.

ఈ సెంచరీ ఆయనకు అంకితం: సంజూ శాంసన్ఈ సెంచరీ ఆయనకు అంకితం: సంజూ శాంసన్ మరోవైపు బిబిసార అసౌబాయేవా తన చివరి గేమ్‌లో దివ్య దేశ్‌ముఖ్‌తో డ్రా చేసుకుని రెండో స్థానంతో సరిపెట్టుకుంది. ఝూ జిన్నర్, అలెగ్జాండ్రా గోర్యాచ్కినా సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచారు. వైశాలి గెలుపుపై భారత చదరంగ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. వైశాలి అద్భుతమైన సన్నద్ధతను, పట్టుదలను ప్రదర్శించింది. కష్టాలను ఎదుర్కొని విజయాన్ని అందుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఇద్దరు భారతీయులు ఉండటం గర్వకారణం:: అని ఆయన ప్రశంసించారు.

వెస్ట్‌బ్రిడ్జ్ ఆనంద్ చెస్ అకాడమీలో శిక్షణ పొందిన వైశాలికి ఈ విజయం చాలా ప్రత్యేకం. గతంలో గ్రాండ్ స్విస్ టైటిళ్లను గెలుచుకున్న వైశాలి, ఇప్పుడు ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌షిప్ బెల్టుపై కన్నేసింది. చెన్నైకి చెందిన ఈ యువ గ్రాండ్ మాస్టర్, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ కీర్తిని మరోసారి ఇనుమడింపజేసింది. రాబోయే టైటిల్ పోరులో ఆమె జూ వెన్‌జున్‌కు గట్టి పోటీనిస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

## విరాట్ కోహ్లీని చూస్తే బాధేస్తోంది.. స్పందించిన జర్మన్ మోడల్!

తాజాగా మీడియాతో మాట్లాడిన లిజ్‌లాజ్.. ఈ మొత్తం వ్యవహారంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. లిజ్‌లాజ్ మాట్లాడుతూ.. నిజం చెప్పాలంటే నాకు విరాట్ కోహ్లీని చూస్తే కొంచెం బాధగా అనిపిస్తోంది. ఇంత చిన్న విషయాన్ని జనం ఎలా గమనిస్తారో.. దానిని ఇంతపెద్ద వార్తగా ఎలా మారుస్తారో నాకర్థం కావడం లేదు. బహుశా కోహ్లీ అనుకోకుండా లైక్ చేసి ఉండవచ్చు. కానీ ఓ గొప్ప క్రీడాకారుడు నా పోస్ట్‌ను ఇష్టపడినందుకు నేను ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని లిజ్‌లాజ్ అన్నారు. తనకు ఈ విషయం ఎలా తెలిసిందో ఆమె వెల్లడిస్తూ.. నిద్ర లేవగానే తన ఇన్‌బాక్స్ వార్తా లింకులు, మెసేజ్‌లతో నిండిపోయిందని ఆమె వివరించింది.

తాను కూడా విరాట్ కోహ్లీకి వీరాభిమానిని అంటూ లిజ్‌లాజ్ ఈ సందర్భంగా వెల్లడించారు. ::నేను దక్షిణాఫ్రికాలో జన్మించాను, జర్మనీలో పెరిగాను. అక్కడ అంతా ఫుట్‌బాల్ హడావుడే ఉంటుంది. కానీ 2025లో నేను భారత్ పర్యటనకు వచ్చినప్పుడు, బెంగళూరులోని నా స్నేహితులు నాకు ఐపీఎల్, క్రికెట్ గురించి పరిచయం చేశారు. ఆర్సీబీకి సపోర్ట్ చేస్తూ విరాట్ కోహ్లీ ఆటను చూడటం ఒక అద్భుతమైన అనుభవం. ఆయన ఓ అసాధారణమైన ఆటగాడు:: అని లిజ్‌లాజ్ ప్రశంసించారు.

గతంలో కూడా నటి అవనీత్ కౌర్ ఫోటోను కోహ్లీ లైక్ చేసినప్పుడు సోషల్ మీడియాలో ఇలాగే చర్చ జరిగింది. అప్పట్లో కోహ్లీ స్పందిస్తూ.. తన ఫీడ్‌ను క్లియర్ చేస్తున్నప్పుడు పొరపాటున లైక్ పడిందని, అది ఇన్‌స్టాగ్రామ్ అల్గారిథమ్ వల్ల జరిగిందని వివరణ ఇచ్చారు. ఇప్పుడు లిజ్‌లాజ్ ఫోటో విషయంలో కూడా అదే రిపీట్ కావడంతో, నెటిజన్లు మళ్లీ ఆ పాత అల్గారిథమ్ ముచ్చటను గుర్తు చేస్తూ విరాట్ కోహ్లీపై సరదాగా మీమ్స్ పేల్చుతున్నారు. వివాదాల నుంచి తప్పించుకోవడానికే కోహ్లీ వెంటనే అన్‌లైక్ చేసినా.. అప్పటికే ఇంటర్నెట్ కన్ను దానిని రికార్డ్ చేసేసింది.




## సాంకేతికతతోనే బంగారు భవిష్యత్తు!

ఏఐ రాకతో ఉద్యోగాలు పూర్తిగా అంతరించిపోతాయనే భయం సమాజంలో విస్తృతంగా కనిపిస్తోంది. కానీ చరిత్ర చెబుతున్నది ఒకటే ప్రతి సాంకేతిక



విప్లవం కొన్ని పాత ఉద్యోగాలను తగ్గించినా, అంతకంటే ఎక్కువ కొత్త అవకాశాలను సృష్టిం చింది. ఇదే పరిస్థితి ఇప్పుడు కూడా కనిపిస్తోంది. రొటీన్ పనులు తగ్గినా, విశ్లేషణ, సృజనాత్మకత, నిర్ణయ సామర్థ్యం అవసరమైన కొత్త రంగాలు విస్తృతంగా పెరుగు తున్నాయి. ఈ కొత్త ప్రపంచంలో డేటా కీలకమైనవనరుగా మారింది. డేటాను సేకరించి, శుభ్రపరచి, ఉపయోగపడేలా మార్చే డేటా ఇంజినీర్లు భవిష్యత్తులో అత్యంత అవసరమై న నిపుణులుగా నిలుస్తున్నారు. అదే డేటాలో దాగి ఉన్న నమూనాలను గుర్తించి భవిష్యత్తు అంచనాలు చేసే డేటా సైంటిస్టులు సంస్థల నిర్ణయాలకు దిశానిర్దేశం చేస్తున్నారు. ఈ విశ్లేషణలను నిజ జీవితంలో పనిచేసే సిస్టమ్లుగా రూపొందించే మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్లు కూడా కీలకపాత్ర



పోషిస్తున్నారు. అంతేకాకుండా, పెద్దస్థాయి సాంకేతిక వ్యవ స్థలను ముందుచూపుతో రూపకల్పన చేసే ఏఐఆర్కిటెక్ట్లు, వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకుని టెక్నాలజీని ఉపయోగకరమైన ఉత్పత్తులుగా మార్చే ప్రొడక్ట్ మేనేజర్లు, సాంకేతిక బృందం, వ్యాపార బృందం మధ్య వారధిగా పనిచేసే ఏఐ ట్రాన్స్ లేటర్లు వంటి కొత్త వృత్తులు వేగంగా ఎదుగుతున్నాయి. ఇవి కేవలం కంప్యూటర్ సైన్స్ చదివిన వారికి మాత్రమే కాకుండా భాషా శాస్త్రం, మేనేజ్మెంట్, సైకాలజీ వంటి రంగాల వారికి కూడా అవకాశాలను తెరు స్తున్నాయి.

ఇటీవల జనరేటివ్ ఏఐ వ్యవస్థలు విస్తృతంగా వినియోగంలోకి రావడంతో ప్రాంప్ట్ ఇంజినీరింగ్ వంటి కొత్త నైపుణ్యాలు వెలుగులోకి వచ్చాయి. సరైన ప్రశ్న అడ గడం కూడా ఒక శాస్త్రంగా మారింది. ఇదే సమయంలో ఏఐ తీసుకునే నిర్ణయాలు సమాజానికి హానికరం కాకుండా ఉండేలా పర్యవేక్షించే ఎథిక్స్ నిపుణులు, డేటా భద్రతను కాపాడే గవర్నెన్స్ స్పెషలిస్టులు కూడా అత్యంత అవసర మైన వృత్తులుగా మారుతున్నారు. ఈపరిణామాలు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయి. భవిష్యత్తు కేవలం డిగ్రీ లపై ఆధారపడదు, నైపుణ్యాలపై ఆధారపడుతుంది. సమ స్యలను అర్థం చేసుకునే సామర్థ్యం, విమర్శనాత్మక ఆలో చన, సృజనాత్మకత, నిరంతర అభ్యాసం వంటి లక్షణాలు రేపటి విజయానికి అసలు పునాదులు. పాతకాలపు బట్టీ విధానం ఇప్పుడు సరిపోదు. విద్యార్థులు కొత్త విషయా లను నేర్చుకోవడంలో ఆసక్తి చూపాలి, టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో తెలుసుకోవాలి. ఇక్కడ తల్లిదండ్రుల పాత్ర కూడా అత్యంత కీలకం. పిల్లలను కేవలం మార్కుల కోసం పరుగులు పెట్టించే పోటీ యంత్రాలుగా కాకుండా, సమస్యలను పరిష్కరించే ఆలోచనాపరులుగా తీర్చిదిద్దాలి. సమా జానికి ఉపయోగపడే సృజనాత్మకతను ప్రోత్సహించాలి. ఎందుకంటే భవిష్యత్తులో నిలబడేది గుర్తుంచుకునే విద్య కాదు, ఆలోచించే విద్య. ప్రపంచంలోని ప్రముఖ సంస్థలు ఇప్పటికే ఏఐ ఆధారిత నిర్ణయ వ్యవస్థల వైపు వేగంగా అడుగులు వేస్తున్నాయి. ఈ మార్పును ముందుగానే అర్థం చేసుకుని సిద్ధమయ్యే విద్యార్థులకే రేపటి ప్రపంచంచెందు తుంది. మార్పుకు భయపడేవారు వెనుకబడిపోతారు. మార్పును స్వీకరించేవారు ముందంజ వేస్తారు. అందుకే ఈ సాంకేతిక సంధికాలాన్ని ఒక ప్రమాదంగా కాకుండా ఒక అపూర్వ అవకాశంగాచూడాలి. నేటి విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా జ్ఞానం కోసం నేర్చుకుంటే, రేపటి ప్రపంచాన్ని నిర్మించే నాయకులుగా ఎదగగలరు. అదే నిజమైన సాంకేతిక స్వర్ణయుగానికి మార్గం.



# మెట్రో ప్రియాంక






మన శరీరానికి ఎంతో అవసరమైన అతి ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ 'ఎ' ఒకటి. కంటి చూపు మెరుగుపడాలన్నా, రోగనిరోధక శక్తి పెరగాలన్నా ఈ విటమిన్ ఎంతో అవసరం. విటమిన్ ఎ సమృద్ధిగా లభించే ఆహారం ఏంటో తెలుసుకుందాం..

విటమిన్ ఎ శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. దీని లోపం కారణంగా శరీరంలో కొన్ని సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి. ఏ విటమిన్ లోపంతో బాధపడే వారికి వంటింట్లోనే చక్కటి పరిష్కాలు ఉన్నాయి.

విటమిన్-ఎ లోపిస్తే వచ్చే సమస్యలు:

విటమిన్-ఎ లోపిస్తే రేచీకటి సమస్య వస్తుంది. రాత్రి సమయంలో దృష్టి సరిగా లేకపోవడం, కళ్ళు పొడిగా మారడం రేచీకటిలో ప్రధాన సమస్యలు. కంటిలోని తెల్లపొర పొడిబారినట్లుగా ఉంటుంది. చర్మం గరుకుగా, పొడిగా మారడం, దురద, జుట్టు పల్చబడటం, గోర్లు పెళుసుగా మారడం. చర్మం చికాకులు, చర్మం వాపు వంటి సమస్యలు ఎదురవుతాయి.

విటమిన్-ఎ లోపం ఉండేవారిలో రోగనిరోధక శక్తి బలహీనంగా మారుతుంది. చాలా తొందరగా ఇన్ఫెక్షన్లకు గురవుతారు. ఏ పని చేయకపోయినా అలసటగా అనిపించడం దీని లక్షణమే. తరచుగా గొంతు, ఛాతీ ఇన్ఫెక్షన్లు, కడుపు సంబంధిత సమస్యలు వస్తుంటాయి. చిన్న చిన్న గాయాలు లేదా మొటిమలు తగ్గడానికి చాలా సమయం పడుతుంది. పిల్లలలో పెరుగుదల మందగిస్తుంది.

**తీసుకోవాల్సిన ఆహారం:**

తోటకూర, పాలకూర, బచ్చలి కూర వంటి ఆకుకూరల్లో విటమిన్ 'ఎ' సమృద్ధిగా ఉంటుంది. ఈ ఆకుకూరల్లో ఎ, సి, ఇ, కె విటమిన్లు, మెగ్నీషియం, ఫోలేట్, పొటాషియం, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి.

క్యారెట్, తీపి గుమ్మడికాయ, చిలకడదుంపలో బీటా-కెరొటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ 'ఎ'గా మారుతుంది.

పండిన మామిడి పండు, బొప్పాయి, దోసకాయ వంటి పండ్లు తీసుకోవాలి.

గుడ్డులోని సొన, పాలు, పెరుగు, వెన్న, చేపల ద్వారా విటమిన్ 'ఎ' నేరుగా అందుతుంది.




ఇప్పటి జీవనశైలిలో మెడ నొప్పి చాలా మందికి సాధారణ సమస్యగా మారింది. ముఖ్యంగా రోజంతా కూర్చొని పనిచేసే వారు, మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను ఎక్కువగా ఉపయోగించే వారిలో ఇది ఎక్కువగా కనిపిస్తోంది. కొందరికి మెడ నొప్పితో పాటు తరచూ తలనొప్పి కూడా ఉ ంటుంది. అయితే ఈ మెడ నొప్పి మెదడుకు హాని చేస్తుందా అనే సందేహం చాలామందిలో ఉ ంటుంది.

నిపుణుల ప్రకారం, మెడలోని ఎముకలు (సర్వైకల్ వెర్టిబ్రా), డిస్కుల్లో మార్పులు వచ్చినప్పుడు నరాలపై ఒత్తిడి పడుతుంది. ఈ నరాలు మెదడుతో అనుసంధానమై ఉంటాయి కాబట్టి, ఆ ఒత్తిడి తలకు చేరి తలనొప్పి కలిగిస్తుంది. అందుకే మెడ నొప్పితో బాధపడే చాలా మందికి తలనొప్పి కూడా వస్తుంది. అయితే, సాధారణంగా మెడ నొప్పి వల్ల నేరుగా మెదడు దెబ్బతింటుందని చెప్పలేము.

# మెట్రో ఈవెనింగ్ సినిమా

# తిమ్మరాజుపల్లి టీవీ మూవీ రివ్యూ




కథ 90వ దశకంలో తిమ్మరాజుపల్లి అనే గ్రామంలో జరుగుతుంది. అప్పట్లో టీవీ అంటే ఒక వింత, అదొక గొప్ప హోదా. ఊరిలో అందరికంటే ముందు తనే టీవీ కొనాలని రామచంద్రయ్య (అమ్మ రమేష్) భావిస్తుండగా, రాజప్ప (ప్రదీప్ కొట్టె) మొదటి టీవీ, డిష్ కొని అందరినీ ఆశ్చర్యపరుస్తాడు. ఊరి జనమంతా రాజప్ప ఇంటికే టీవీ చూడటానికి వస్తుంటారు. ఇదే క్రమంలో సతీష్ (సాయి తేజ్), రాజప్ప చెల్లెలు శారద (వేద) ప్రేమలో పడతాడు.

వీరి ప్రేమ విషయం తెలిసి రాజప్ప గొడవ పడగా.. "నీ టీవీ లేకుండా చేస్తా" అని సతీష్ సవాల్ విసురుతాడు. సరిగ్గా అదే రోజు రాజప్ప ఇంట్లో టీవీ చోరీకి గురవుతుంది. అందరూ సతీష్‌నే అనుమానించడంతో, రెండు వారాల్లో టీవీని వెతికి తెస్తానని అతను గడువు కోరుతాడు. ఇంతకీ టీవీని దొంగిలించింది ఎవరు? సతీష్ తనపై పడ్డ నిందను ఎలా పోగొట్టుకున్నాడు? అనేదే మిగతా కథ.

విశ్లేషణ దర్శకుడు ముని తన నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఈ కథను అల్లుకున్నారు. కథాంశం చాలా సరళంగా ఉన్నప్పటికీ, దానిని తెరపై ఆవిష్కరించిన విధానం హృదయాలను హత్తుకుంటుంది. 90వ దశకంలో పల్లెటూరి మనుషుల మనస్తత్వాలు, ఇగోలు, టీవీ పట్ల ఉన్న క్రేజ్‌ను దర్శకుడు ఎంతో సహజంగా చూపించారు. బలవంతపు కమర్షియల్ హంగులకు పోకుండా, కథను ఒక నిజాయితీ గల డ్రామాగా మలిచారు.




# రిపబ్లిక్ డే వేళ ప్రేమయుద్ధం



బ్రహ్మాస్త్రంలో ప్రేమికులుగా కనిపించి ప్రేక్షకుల్ని అలరించిన రణ్బీర్ కపూర్, అలియా భట్లను మరోసారి జంటగా చూపించబోతున్న చిత్రం లవ్ అండ్ వార్. విక్కీ కౌశల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ ముక్కోణపు ప్రేమకథను ప్రముఖ దర్శకనిర్మాత సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్నారు. 2025లోనే తెరపైకి రావాల్సిన ఈ చిత్రం కొన్ని కారణాలతో వాయిదా పడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 21న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించింది చిత్రబృందం. ప్రేమ, నమ్మకం, యుద్ధం.. లాంటి అంశాల మేళవింపుగా తీర్చిదిద్దుతున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగు తున్నాయి. ప్రస్తుతం ఆల్ఫా చిత్రం తో అలియా, 'రామాయణతో రణ్బీర్ బిజీగా గడపుతున్నారు.

# ఆదర్శ పోరాటం



క్లాస్ మాస్ని ఆవిష్కరించే కథానాయకుడు వెంకటేశ్, దర్శకుడు త్రివిక్రమ్ కలిసి చేస్తున్న చిత్రం... ఆదర్శకుటుంబం హౌస్ నెం.47 (ఏకే 47). శ్రీనిధిశెట్టి కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్లో జరుగుతోంది. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సెట్లో కథానాయకుడు వెంకటేశ్, ఇతర తారాగణంపై కీలకమైన పోరాట సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. చిత్రీకరణ తుదిదశకు చేరుకున్నట్టు సమాచారం. కుటుంబ అనుబంధాలు, డ్రామాతో కూడిన చిత్రమిది. వేసవి లక్ష్యంగానే పట్టాలెక్కిన ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశా లున్నాయి. ఈ చిత్రానికి సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్.

# జైలర్ 2 లీకుల బెడద



కళానిధి మారన్ నేతృత్వంలోని సన్ పిక్చర్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సీన్లు లీక్ అవ్వడంపై నిర్మాణ సంస్థ సీరియస్ అయ్యింది. దీనిపై ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ.. "లీకైన క్లిప్స్‌ను ఎవరూ షేర్ చేయవద్దని, వాటిని ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని" హెచ్చరించారు. ఇప్పటికే పైరసీ నిరోధక బృందం సోషల్ మీడియా వేదికలను నిరంతరం పర్యవేక్షిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న భారీ బడ్జెట్ మల్టీస్టారర్ చిత్రం జైలర్ 2. నెల్సన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. ఈ సినిమాలో మలయాల స్టార్ మోహన్ లాల్ సైతం నటిస్తున్నారు.

# ఓటీటీల్లోకి వచ్చేసిన 'సుయోధన'




ఈ సినిమాను వైఎస్ మాధవరెడ్డి తెరకెక్కించాడు. టీజర్, ట్రైలర్ తో మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేసిన ఈ సినిమా మార్చి 27న థియేటర్లలోకి వచ్చింది. అయితే, విడుదలై నెల గడుస్తున్నా సందర్భంగా తాజాగా ఈ సినిమా ఓటీటీలో కి వచ్చేసింది ఈ మూవీ. అయితే ఒకటి కాదు రెండు ఓటీటీలో ఈ సినిమా ఇవాళ్టి నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేసింది. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియో ప్లాట్‌ఫారమ్‌లలో స్ట్రీమింగ్ కి వచ్చేసింది. మరి, థియేటర్స్ లో ఆశించిన ఫలితం దక్కించుకొని ఈ సినిమాకు ఓటీటీలో ఎలాంటి స్పందన వస్తుంది అనేది చూడాలి.

వరుణ్ (ప్రియదర్శి) ఓ ఫోలీ (సినిమాలకు సౌండ్ ఎఫెక్ట్స్ క్రియేట్ చేసే ఆర్టిస్ట్)గా వర్క్ చేస్తుంటాడు. అతనికి చిన్నప్పటి నుంచీ సుయోధన అనే మిస్టీరియస్ సౌండ్ వినిపిస్తుంటుంది. అప్పుడే కళ్ల ముందు దుర్యోధనుడి రూపం కనిపిస్తుంటుంది. దీంతో వరుణ్ ఆందోళన చెందుతుంటాడు. అతని తండ్రి ప్రకాష్ (సాయి కుమార్) రంగ స్థల నటుడు. ఆయనకు దుర్యోధనుడి పాత్రలు వేయడమంటే చాలా ఇష్టం. అయితే, ఆ రూపంలో తనను చూసిన కొడుకు భయపడుతున్నాడని డాక్టర్స్ చెప్పడంతో నాటకాలకు స్వస్తి పలుకుతాడు.

ఆ తర్వాత పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చి ఎమ్మెల్యే రేసులో ఉంటాడు. ఈ గ్యాప్‌లో ఓ డెమో ఫిల్మ్ షూట్ కోసం వచ్చిన సమిత (ద్రిషిక చందర్) వరుణ్‌కు పరిచయం అవుతుంది. ఆమె షూట్ చేసిన క్యారెక్టర్‌లోనూ వరుణ్‌కు దుర్యోధనుడే కనిపిస్తాడు. తన ప్రమాదం పొంచి ఉన్నప్పుడే ఈ రూపం కనిపిస్తుందని తెలుసుకుంటాడు వరుణ్. సరిగ్గా అదే టైంలో తండ్రిలోనే అతనికి దుర్యోధనుడు కనిపించగా ఆ తర్వాత జరిగిన దాడిలో తండ్రి చనిపోతాడు. అసలు వరుణ్ తండ్రిని చంపింది ఎవరు? ఈ మర్డర్ వెనుక పొలిటికల్ స్కెచ్ ఏమైనా ఉందా? వరుణ్‌ను వెంటాడుతున్న సుయోధన రూపం మిస్టరీ ఏంటి? అనేది తెలియాలంటే మూవీ చూడాల్సిందే.



# ఓటీటీలోకి 'బ్యాండ్ మేళం'

'కోర్ట్' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన చిత్రం 'బ్యాండ్ మేళం' గ్రామీణ నేపథ్యంతో కూడిన లవ్ అండ్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది.మార్చి 26న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ, కథలోని నేటివిటీ వల్ల ప్రేక్షకులను ఆకట్టుకుంది.

ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ జుజు5 సొంతం చేసుకుంది. ఏప్రిల్ 24 నుంచి ఈ మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు సదరు సంస్థ అధికారికంగా ప్రకటించింది. "మీరు మెచ్చిన జంట మరోసారి దరువెయ్యబోతున్నారు.. ఆర్ యూ రెడీ ఫర్ ది రిథమ్" అంటూ సోషల్ మీడియా వేదికగా పోస్టర్‌ను విడుదల చేసింది.

ఈ సినిమా కథ విషయానికి వస్తే..

యాదగిరి అలియాస్ గిరి (రోషన్), రాజీ (శ్రీదేవి) వరుసకు బావ మరదలు కావడంతో వీరిద్దరికీ పెళ్లి చేయాలని వాళ్ల చిన్నప్పుడే పెద్దలు నిశ్చయిస్తారు. కానీ వీళ్లిద్దరూ పెరిగి పెద్దయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోతాయి. గిరి మ్యూజిక్ అంటే ఎంతో ప్రాణం పెడతారు రాజీ మాత్రం చదువులలో టాపర్ గా ఉంటుంది. మ్యూజిక్ అంటే ఎంతో ఇష్టమైనటువంటి గిరి తన స్నేహితులతో కలిసి ఊర్లో మ్యూజిక్ బ్యాండ్ పెడతారు. ఇక రాజీ మాత్రం ఉన్నది చదువుల కోసం పట్నం వెళ్తుంది. ఇక వీరిద్దరికి పెళ్లి చేయాలని నిర్ణయించుకున్నప్పుడు రాజీ తండ్రి సాయన్న (సాయికుమార్) అందుకు ఒకప్పుడు. చిన్నప్పటినుంచి రాజీ తనకు కాబోయే పెళ్ళామని కలలు కన్నా గిరి తన మరదలి కోసం ఏం చేశాడు? నిజంగానే రాజి వేరే వారిని పెళ్లి చేసుకుందా? లేక వీరిద్దరికి పెళ్లి జరిగిందా? అనేది తెలియాలి అంటే సినిమా చూడాల్సిందే.

# ఒంటరితనమే బెస్ట్ అంటూ హన్సిక



విడాకుల తర్వాత హన్సిక తన సమయాన్ని పూర్తిగా తనకు ఇష్టమైన పనులకే కేటాయిస్తున్నారు. ముఖ్యంగా తన కుటుంబ సభ్యులతో గడపడం, నచ్చిన ప్రదేశాలకు వెళ్లడం ద్వారా ఆమె మానసిక ఉల్లాసాన్ని పొందుతున్నారు. "నేను నా వాళ్లతో ఉన్నప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిది. నాకు నచ్చిన పనులు చేస్తూ, కెరీర్‌పై దృష్టి పెడుతూ చాలా హ్యాపీగా ఉన్నాను" అని ఆమె వెల్లడించారు. ఒకప్పుడు బంధాల మధ్య నలిగిపోయిన హన్సిక, ఇప్పుడు తనకంటూ కొంత సమయాన్ని కేటాయించుకుంటూ స్వయం ప్రేమని (గావశ్రీట-శ్రీశీజవ) చాటుకుంటున్నారు. ఒంటరితనం అంటే భయం కాదని, అది మనల్ని మనం అర్థం చేసుకునే ఒక గొప్ప అవకాశం అని ఆమె మాటలు స్పష్టం చేస్తున్నాయి.

గతం ముగిసిన అధ్యాయం.. భవిష్యత్తుపై గురి హన్సిక తన మాజీ భర్త సోహైల్ నుంచి మనస్పర్థల కారణంగా విడిపోయిన సంగతి తెలిసిందే. ఆ చేదు జ్ఞాపకాలను వెనక్కి నెట్టి, భవిష్యత్తు వైపు ఆమె ధైర్యంగా అడుగులు వేస్తున్నారు. గతంలో జరిగిన విషయాల గురించి ఆలోచించి బాధపడటం కంటే, వర్తమానంలో సంతోషంగా ఉండటమే ముఖ్యమని ఆమె భావిస్తున్నారు. విడాకుల తర్వాత సెలబ్రిటీలు కుంగిపోతారనే వాదనకు భిన్నంగా, హన్సిక తన కెరీర్ మరియు వ్యక్తిగత ఎదుగుదలపై దృష్టి సారించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఆమె ధైర్యాన్ని అభిమానులు మెచ్చుకుంటున్నారు.

Published, Printed, Edited and Owned by **DEVARAKONDA KALIDAS** Printed at DK Publications, 2-3-691/1/A, CPL Main Road, Amberpet, Hyderabad and Published at D.No.1-9-628/4, J.P.Residency, Vidyangar, Hyderabad - 44, **Editor: D.Kalidas, RNI.NO.68319/98, Post Regd.No. HSE/953/2014-16**